**యువతితో బాబా అసభ్య ప్రవర్తన..**

రాజస్థాన్,అక్టోబర్25,(నిజం చెపుతాం) రాజస్థాన్ కి చెందిన బాబా బాలక్‌నాథ్ పేరు ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారింది. 40 ఏళ్ల బాలక్‌నాథ్.. ఆదిత్యనాథ్‌లా.. నాథ్ సంప్రదాయానికి చెందినవారు.బె్హ్రోడ్‌లోని ఓ గ్రామంలో 1984లో యాదవ కుటుంబంలో బాలక్‌నాథ్ జన్మించారు. 12వ తరగతి వరకూ చదివారు. రోహ్‌తక్‌లోని మస్త్‌నాథ్ మఠానికి చెందిన బాలక్‌నాథ్ ఎనిమిదో మహంత్.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**ఉద్యోగులకు రెండు డీఏలు**

హైదరాబాద్,అక్టోబర్25,(నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుక్రవారం తీపి కబురు వచ్చే అవకాశం ఉంది. ఉద్యోగుల డీఏ బకాయిలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించి శుక్రవారం నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.. ఉద్యోగులకు రావాల్సినవి ఐదు డీఏలు పెండింగులో ఉండగా, గరిష్ఠంగా రెండు డీఏలు ఇచ్చేందుకు ప్రభుత్వం..

సూర్యాపేట | శనివారం | 26-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 265 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# ఆశ్చర్యపరిచిన మోదీ చాణక్యం....

- రష్యాలోని కజాన్ వేదికగా ముగిసిన బ్రిక్స్ సమ్మిట్
- ప్రపంచ దేశాల్లో భారత కీలక పాత్ర పోషిస్తోంది
- శక్తిమంతమైన పాశ్చాత్య దేశాలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూనే- మరోవంక బ్రిక్స్ సభ్య దేశాలు చైనా, రష్యా సహా ఇతర అభివృద్ధి చెందుతోన్న దేశాలతో సన్నిహితంగా మెలగడం భారత్
- ప్రధాని నరేంద్ర మోదీ



రష్యా,అక్టోబర్25,(నిజం చెపుతాం) రష్యాలోని కజాన్ వేదికగా ముగిసిన బ్రిక్స్ సమ్మిట్.. ప్రపంచ దేశాల్లో భారత కీలక పాత్ర పోషిస్తోందనే విషయాన్ని చాటి చెప్పింది. ఒకవంక కెనడా ఒక్కటి మినహాయిస్తే జీ7లో సభ్యత్వం ఉన్న శక్తిమంతమైన పాశ్చాత్య దేశాలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూనే- మరోవంక బ్రిక్స్ సభ్య దేశాలు చైనా, రష్యా సహా ఇతర అభివృద్ధి చెందుతోన్న దేశాలతో సన్నిహితంగా మెలగడం భారత్ చతురతకు అద్దం పట్టింది.పాశ్చాత్య దేశాల నుంచి ఎలాంటి విమర్శలకు అవకాశం ఇవ్వకుండా బ్రిక్స్, జీ7 వంటి అత్యున్నత అంతర్జాతీయ గ్రూప్‌లతో స్నేహ సంబంధాలను కొనసాగించగల సామర్థ్యం దేశ ప్రతిష్ఠను పెంచింది. ఇది- దౌత్యనీతిలో భారత్ అనుసరిస్తోన్న విధానాలకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. వివిధ దేశాల మధ్య ఏర్పడిన విభేదాలను సైతం రూపుమాపగలిగేలా ఆవిర్భవించగలుగుతోంది.. భారత్.బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ- రష్యా, చైనా అధ్యక్షులు గి జిన్‌పింగ్, ఇతర సభ్య దేశాల అధినేతలు, ప్రధానమంత్రులతో నాయకులతో సమావేశం అయ్యారు. ప్రపంచ శాంతి, సుస్థిరతను ప్రోత్సహించడంలో భారత్ ఎంత అంకితభావంతో పని చేస్తోందనే విషయాన్ని వివరించారు.ఆసియా దేశాల్లో భారత నాయకత్వ సామర్థ్యాన్ని, చైనాతో స్థిరమైన సంబంధాలను కొనసాగించగల నైపుణ్యాన్ని సుప్రసిద్ధ ప్రపంచ రాజకీయవేత్త ఇయాన్ బ్రెమ్మర్ సైతం ప్రశంసించడం గమనార్హం. చైనా అధ్యక్షుడు గి జిన్‌పింగ్‌తో మోదీ సమావేశం కావడం బ్రిక్స్ సమ్మిట్‌లో చోటు చేసుకున్న కీలక పరిణామాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు.దీనికి కారణం లేకపోలేదు. నాలుగు సంవత్సరాల పాటు భారత్- చైనా మధ్య కోల్డ్ వార్ సాగిన ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో జిన్‌పింగ్‌తో మోదీ ముఖాముఖి భేటీ కావడం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింద. బ్రిక్స్ వంటి అత్యున్నత వేదికపై- ప్రత్యేకించి చైనా వంటి ప్రధాన శక్తులతో తన సంబంధాలను పునరుద్ధరింపజేసుకోవడం దౌత్య నీతికి నిదర్శనం. ఈ రెండు దేశాల ఆర్మీ కమాండర్ల మధ్య 30 రౌండ్లకు పైగా చర్చలు జరిపడం, నాలుగు సంవత్సరాల పాటు కొనసాగిన ప్రతిష్ఠంభనను పరిష్కరించుకునేలా పురోగతి సాధించడం హైలైట్. అదే సమయంలో ప్రపంచ శాంతి కోసం మధ్యవర్తిత్వ పాత్ర పోషించడానికీ సిద్ధంగా ఉన్నామనే సంకేతాలను పంపించారు మోదీ.ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధానికి పరిష్కారం కనుగొనడంలో రష్యా, ఉక్రెయిన్, వాటికి మద్దతు పలుకుతున్న దేశాలన్నీ కూడా భారత్ వైపు చూపులు సారించాయి. సమతౌల్యంతో కూడిన దౌత్యనీతిని అనుసరిస్తోండటమే దీనికి కారణమని చెప్పడంలో సందేహాలు అక్కర్లేదు.బద్ధ శత్రువులుగా ఉంటోన్న రష్యా- ఉక్రెయిన్ రెండింటితోనూ సమాన స్థాయిలో గౌరవాన్న పొందగలిగిన ప్రపంచ నాయకుడు బహుశా మోదీ ఒక్కరే. బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ ఇరాన్‌కు చెందిన మసౌద్ పెజెష్కియాన్‌ను కూడా కలుసుకున్నారు. ప్రపంచ శాంతిని పెంపొందించడంలో దేశ అంకితభావం గురించి వివరించారు.పాకిస్తాన్‌కు చైనా మద్దతు ఇస్తోన్న నేపథ్యంలో మోదీ తీవ్రవాదం గురించి మాట్లాడటం, ద్వంద్వ ప్రమాణాలకు స్వస్తి పలకాలంటూ హితబోధ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్‌కు పెను ముప్పుగా ఉంటో వస్తోన్న తీవ్రవాద సంస్థలు, ఇతర మిలిటెంట్ గ్రూపులకు అండదండలు అందిస్తోన్న పాకిస్తాన్‌కు మద్దతుగా ఉన్న దేశాలను ఆయన విమర్శించారు.బ్రిక్స్ సభ్య దేశాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలిచింది భారత్. దీనికి కారణమైన డిజిటల్ టెక్నాలజీ, సుస్థిరాభివృద్ధి, అంతర్జాతీయ దౌత్యంలో చొరవ చూపించడం భారత్‌ను ప్రత్యేకంగా నిలిపింది. ఇది- రష్యాతో తన సంబంధాన్ని బలోపేతం చేయడానికి, చైనాతో చర్చలలో పాల్గొనడానికి, ప్రపంచ పాలనా సంస్కరణల్లో కీలక పాత్ర పోషించడానికి భారత్‌కు ఓ చక్కని అవకాశాన్ని కల్పించినట్టయింది.రష్యా, ఇతర పాశ్చాత్య దేశాలతో సత్సంబంధాలను కొనసాగించడం ద్వారా అలీన దేశంగా భారత్ తన ప్రత్యేకతను మరోసారి నిలుపుకొన్నట్టయింది. ప్రపంచ శాంతిని నెలకొల్పడంలో మధ్యవర్తిగా వ్యవహరించడానికి వీలు కల్పించింది. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం కొనసాగిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర దేశాలు తమ దౌత్య విధానాలపై పునఃసమీక్షించుకుంటోన్న పరిస్థితుల్లో మోదీ రష్యాలో అడుగుపెట్టారు.దౌత్యం, సభ్య దేశాల మధ్య ఓపెన్ డిబేట్- అన్నింటికంటే ముఖ్యంగా ఘర్షణలకు తావులేకుండా శాంతియుత పరిష్కారాలను ప్రోత్సహించడంలో హేతువాద గళాన్ని భారత్ గట్టిగా వినిపించగలిగింది. వనరులు అధికంగా ఉన్న రష్యన్ ఆర్కిటిక్, నార్తర్న్ సీ రూట్ (%చీూ=%)లో భారతదేశం పాల్గొనడం కీలక చర్చనీయాంశాలుగా మారాయి.ఇండో-రష్యన్ కార్గో రవాణా, ఆర్కిటిక్ షిప్‌ల నిర్మాణంలో ఉమ్మడి ప్రాజెక్టులు, ధ్రువ ప్రాంత సముద్ర జలాల్లో నావిగేషన్, భారత నావికులకు మాత్రమే సాధ్యమయ్యే శిక్షణ వంటి కార్యక్రమాలు ఎన్ఎస్ఆర్‌లో చర్చకు వచ్చాయి. సభ్య దేశాల మధ్య భద్రత, తీవ్రవాద వ్యతిరేక నినాదం, ఈ రీజియన్‌లో సుస్థిరత్వపై దృష్టి సారించాయి.ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన నిఘా భాగస్వామ్యం, ప్రాంతీయ సహకారం అత్యవసరమని, ఆసియా రీజియన్‌లో సరిహద్దుల ఉల్లంఘనలను సమష్టిగా ఎదుర్కోవాల్సి ఉంటుందని మోదీ బ్రిక్స్ సదస్సులో పిలుపునిచ్చారు. తూర్పు- పశ్చిమాసియా దేశాల మధ్య ఒక ప్రధాన అనుసంధానకర్తగా భారత్ ఆవిర్భవించిందనే సందేశాన్ని ఇచ్చారు.కెనడాను మినహాయించితే- వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాంతీయ స్థిరత్వం, భద్రత భాగస్వామ్యం, తీవ్రవాదాన్ని అణచివేయడం, ఇండో-పసిఫిక్ రీజియన్‌లో సముద్ర జలాల భద్రత వంటి కీలక సమస్యలపై జీ7 సభ్య దేశాలను ఏకతాటిపైకి తీసుకుని రాగలిగింది భారత్.ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ మృతికి సంబంధించి తలెత్తిన వివాదాల నేపథ్యంలో కెనడాతో భారత సంబంధాలు ఉద్రిక్తంగా మారాయి. రెండు దేశాల మధ్య విద్యార్థుల ఇమ్మిగ్రేషన్, వాణిజ్య రంగాన్ని కొంతమేర ప్రభావితం చేసింది. ఏదేమైనప్పటికీ, ఇతర జీ7 దేశాలతో భారత్ తన దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోగలిగింది.. గత ఏడాది అక్టోబర్ 7వ తేదీన ప్రారంభమైన గాజా వివాదం వంటి ప్రపంచం ఎదుర్కొంటోన్న ఉద్రిక్తతల మధ్య భారత్.. అత్యంత అప్రమత్తంగా, సమతౌల్యతను కొనసాగించడం దేశ వ్యూహాత్మక దౌత్య నీతికి నిదర్శనం. రెండు దేశాలు కూడా సంయమనం పాటించాల్సి ఉంటుందని, చర్చల ద్వారా శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలంటూ కుండబద్దలు కొట్టారు మోదీ.ఇజ్రాయెల్‌తో బలమైన సంబంధాలను కొనసాగిస్తూనే పాలస్తీనాకు దీర్ఘకాల మద్దతును బ్యాలెన్సింగ్ చేయడం అనేది దేశ దౌత్య సామర్థ్యాలు, ??సంక్లిష్ట భౌగోళిక రాజకీయ ప్రయోజనాలను ఎలా కాపాడుకుంటోందనేది ప్రస్ఫుటింపజేసింది. దేశం సంక్లిష్ట భౌగోళిక రాజకీయ సమస్యలను పరిష్కరించుకుంటూ బలమైన ఆర్థిక భాగస్వామ్యాలు, సాంస్కృతిక సంబంధాలను ఏర్పరచుకుంటోందనే విషయాన్ని బ్రిక్స్ సమ్మిట్ మరోసారి చాటిచెప్పింది.

# ఫోన్ ట్యాపింగ్...

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన ఆరోపణలు



**మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నారన్న కేటీఆర్**

**దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ చేయడం లేదని ప్రకటన చేయాలని సవాల్**

**రూ.50 లక్షల బ్యాగుతో దొరికిన వ్యక్తిని దొంగ అనకుంటే ఏమంటారని ఎద్దేవా**

*హైదరాబాద్,అక్టోబర్25,(నిజం చెపుతాం) సీఎం రేవంత్ రెడ్డి... రాష్ట్ర మంత్రులు, సొంత పార్టీ ఎమ్మెల్యేలు, తనతో సహా ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మంత్రుల ఫోన్లతో పాటు తన ఫోన్ ను ట్యాపింగ్ చేయడం లేదని సీఎం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే ఆయన కెమెరాల ముందు లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధం కావాలని సవాల్ చేశారు. తాను కూడా సిద్ధమే అన్నారు. హైదరాబాద్‌లో ఏబీపీ సదరన్ కాన్‌క్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు.రేవంత్ రెడ్డి బాధ్యతాయుతమైన సీఎం పదవిలోకి వచ్చాక కూడా నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ప్రజాప్రతినిధిని కొనుగోలు చేసేందుకు రూ.50 లక్షల బ్యాగుతో పట్టుబడిన వ్యక్తిని దొంగ అనకుండా ఇంకేమని అంటారని ఎద్దేవా చేశారు.నాడు మండలి సభ్యులను కొనుగోలు చేసే ప్రయత్నం చేశాడు కాబట్టే ఆయనపై కేసు పెట్టాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పది నెలల కాలంలో అన్నింటా విఫలమైందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు నెరవేరుస్తామని చెప్పి... అమలు చేయలేకపోయారన్నారు. మరోవైపు, ఈ సదస్సుకు హాజరైన యువత... కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడింది.*

# మూసీ ప్రాంత ప్రజల కోసం అక్కడే ఉంటా

## రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నా: కిషన్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్25,(నిజం చెపుతాం) మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలల పాటు ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇందిరాపార్క్ వద్ద మూసీ ప్రాంతాల్లోని పేదల ఇళ్ల కూల్చివేతలను నిరసిస్తూ బీజేపీ అధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ... మూసీ పరీవాహక ప్రాంతంలో ఉంటున్న ప్రజల కోసం తాను అక్కడ ఉండేందుకు సిద్ధమేనన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతోందని, కానీ నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికీ శంకుస్థాపన చేయలేదన్నారు. కానీ దశాబ్దాలుగా నివసిస్తున్న వారి ఇళ్లను కూల్చివేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. హామీల పేరుతో తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి, సోనియా, రాహుల్ గాంధీ మభ్యపెట్టారని ఆరోపించారు.బీఆర్ఎస్ హయాంలో కూడా ప్రజల ఇళ్లకు మార్కింగ్ చేసి భయపెట్టారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదే దారిలో నడుస్తోందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ ఏళ్లగా అక్కడ ఉంటున్న వారి ఇళ్లను కూల్చివేస్తే ఊరుకునేది లేదన్నారు. రిటైనింగ్ వాల్‌తో సుందరీకరణ చేసుకోవాలని సూచించారు. మూసీ పక్కన ఉండలేకపోతున్నామని బాధితులు ఎవరైనా చెప్పారా? అని కిషన్ రెడ్డి నిలదీశారు.





## మూసీ ప్రక్షాళన అంశంలో కాంగ్రెస్ X బీజేపీ

### - బండి సంజయ్

హైదరాబాద్,అక్టోబర్25,(నిజం చెపుతాం) మూసీ ప్రక్షాళన అంశంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ఈ అంశంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. మూసీ నది సర్వనాశనానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని ఆరోపించారు. పరిశ్రమలకు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చింది కాంగ్రెస్సేనని మండిపడ్డారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో మంత్రులు తిరగాలని బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొంతన లేకుండా మాట్లాడుతున్నారని, మూసీ సుందరీకరణా? లేక, పునరుజ్జీవమా? అనేదానిపై స్పష్టత లేదన్నారు. గతంలో లక్షన్నర కోట్లు ఖర్చు అన్నారు... ఇప్పుడు ఆ మాట అనలేదంటున్నారు అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మూసీ ప్రక్షాళన పేదల కోసం కాదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా పేరిట డ్రామా ఆడుతున్నారని ధ్వజమెత్తారు.



## నేడు సచివాలయ ముట్టడి

### బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్

**- ఆందోళనలు చేపడుతున్న పోలీసుల కుటుంబ సభ్యులు**

**- వన్ పోలీస్ హామీ అమలు చేయాలని డిమాండ్**

హైదరాబాద్,అక్టోబర్25(నిజం చెపుతాం) రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి ధ్వజమెత్తారు. పోలీసు కుటుంబాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత దారుణంగా అవమానిస్తున్నారని మండిపడ్డారు. ఈ విధంగా చంటిపిల్లలను చంకలో వేసుకుని సెక్రటేరియట్ వద్దకు వందలాది పోలీసు కుటుంబాలు రావాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. బెటాలియన్లలో పనిచేసే పోలీసుల కుటుంబ సభ్యులు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేపడుతున్న సంగతి తెలిసిందే.

# స్పెషల్ ఫీజుల పేరుతో విద్యార్థుల వద్ద అదనపు డబ్బుల వసూలు

ఎస్.ఎఫ్.ఐ నాయకులు

ఆలేరు అక్టోబర్ 25 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రాజారాం విద్యార్థుల నుండి కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి డబ్బులు రావడం లేదనీ,విద్యార్థులు డబ్బులు ఇవ్వాలనే నెపంతో స్పెషల్ ఫీజుల పేరుతో అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారని డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరిన వారి నుండి తీసుకోవలసిన అడ్మిషన్ ఫీజును సెకండ్ ఇయర్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల నుండి బలవంతంగా స్పెషల్ ఫీజుల పేరుతో వసూలు చేస్తున్నారని ఇట్టి విషయాన్ని ఎస్ఎఫ్ఐ మరియు డివైఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. కళాశాలలో ఏవైనా మౌలిక వసతుల లోపం ఉంటే ఆ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించవలసిన ప్రిన్సిపాల్ పేద విద్యార్థుల నుండి డబ్బులు ఎలా వసూలు చేస్తారని వారు ప్రశ్నించారు...?అదనపు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించడాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఇప్పటికైనా మానుకోవాలని ఇలాంటి తప్పుడు విధానాల వల్ల భవిష్యత్తులో డిగ్రీ కళాశాల అడ్మిషన్లు తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు.గత 15 రోజుల క్రితం ఒక విద్యార్థిని నుండి 8000 రూపాయలు వసూలు చేశారని,దీన్ని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు వెళ్లి ప్రశ్నించగా తిరిగి ఆ విద్యార్థినికి 4 వేల రూపాయలు తిరిగి ఇచ్చాడని ఇవి నా సొంత డబ్బులు మీకు ఇస్తు న్నాను అని బుకాయించడం తో ప్రిన్సిపాల్ వైఖరి ఏమిటో తెలుస్తుందన్నారు.ఉన్నత అధికారులు ఇప్పటికైనా వెంటనే స్పందించి విచారణ చేసి అదనపు డబ్బులు వసూలు చేస్తున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభించాలి



ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి

ఆలేరు అక్టోబర్ 25 (నిజం చెపుతాం)

సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ఏ.ఇక్బాల్

సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎమ్ఏ.ఇక్బాల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే రైతులు అప్పులు తెచ్చి పంట పెట్టుబడి పెట్టి అప్పుల పాలై ఉన్నారనీ,ప్రభుత్వం కనీసం పత్తి మద్దతు ధర పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంతట పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని ప్రకటించారు కానీ ఆలేరు మండలంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక రైతుల కష్టం దళారుల పాలవుతుందని పత్తి ఎక్కువ కాలం నిలువ ఉంచడం వల్ల రంగు మారి నష్టపోతాం అనే భయంతో రైతులు ప్రైవేటు కొనుగోలుదారులకు అమ్ముకోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు.ఈ కార్యక్రమంలో మొరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజు,ఘనగాని మల్లేష్,తాళ్లపల్లి గణేష్,బొప్పిడి యాదగిరి,చెన్న రాజేష్,కాసుల నరేష్,శాంత తదితరులు పాల్గొన్నారు.

## పశువుల కంటైనర్ పట్టివేత



దాదాపుగా 40 లక్షల విలువ గల పశువుల అపహరణ.

తిరుమలగిరి (సాగర్) అక్టోబర్ 25 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం రంగుండ్ల గ్రామం నుంచి అర్ధరాత్రి 12 గేదెలు 22 ఎద్దులను కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని సాగర్ పోలీసులు పట్టుకున్నారు. గేదలు ఎద్దులను చండూరు బోరుగడ్డ గోశాలకు పోలీసులు తరలించారు ముగ్గురు పై కేసు నమోదు చేశారు పట్టుబడ్డ గేదెలు ఎద్దుల విలువ సుమారుగా 40 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు

## సాయి సన్నిధిలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్..!



చింతపల్లి,అక్టోబర్ 25 నిజం చెపుతాం.

దైవచింతన తో మానసిక ప్రశాంతత పొందవచ్చునని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పేర్కొన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్లో డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో ముఖాముఖి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానిక సాయి మందిరంలో బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిబాబా ఆలయ ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనంజయ, కమిటీ సభ్యులు,వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక దర్శనం చేపించారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా మొదటిసారిగా విచ్చేసి బాబాను దర్శించుకున్న జిల్లా ఎస్పీ శరత చంద్ర పవర్ ఆలయ కమిటీ సభ్యులు శాలువాల తో ఘనంగా సన్మానించి సాయిబాబా ప్రతిమను అందజేశారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట దేవరకొండ డి.ఎస్.పి, నాంపల్లి సిఐ నవీన్ కుమార్ చింతపల్లి ఎస్ ఐ బి యాదయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ, కోశాధికారి ఊరే కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కోమిరిశెట్టి వెంకటయ్య, తడక మళ్ల శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 25(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక తాత నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే పాల్గొని వారి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నవభారత్ యూత్ అసోసియేషన్ సభ్యుల సేవాభావంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ చేయడం చాలా శుభపరిణామం అని రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్ ఆకాంక్షించారు. డిఆర్డిఓ పిడి నాగిరెడ్డి,డివైఎస్ఓ ధనంజనేయులు, కౌన్సిలర్ లక్ష్మీ,ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి,హెచ్ఎం లోకియా నాయక్, నవభారత్ యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్,ఏపిడి రమణ, యూత్ సభ్యులు అగ్రి అవినాష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బి.సి. కమీషన్ బృందం కలెక్టరేట్ కార్యాలయానికి..

మిర్యాలగూడ అక్టోబర్ 25 (నిజం న్యూస్)

ఉమ్మడి నల్గొండ జిల్లా వాస్తవ్యులందరికి తెలియజేయునది ఏమనగా! తెలంగాణ బి.సి. కమీషన్ బృందం తేది:04-11-2024 నాడు నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చుచున్నారు. బి.సి కమీషన్ బృందం నల్గొండ జిల్లాలోని అన్ని కులాల వారు అనగా ఎస్.సి / ఎస్.టి/ బి.సి / మైనారిటి / సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, మరియు ఆర్థిక విశ్లేషణ చేయుదురు. ఆరోజు నల్గొండ జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయములో బి.సి కమీషన్ చైర్మన్ గారి నేతృత్వంలో ఉ//10.00 గం//నుండి సా// 4.00 గం//ల వరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుంది. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి. కమీషన్ బృందం వారికి అందజేయవచ్చును. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి (6) సెట్లను నల్గొండ కలెక్టరేట్ లో తేది: 04-11-2024 నాడు ఉ//10.00 గం// నుండి సా//4.00 గం//ల వరకు బి.సి కమీషన్ కు అందజేయవలెను. వారి వాదనలకు మద్దతుగా సాక్ష్యాలను జతపర్చవలెనని తెలియజేయుచున్నాము.

## బన్నె సోమమ్మ మృతి బాధాకరం



మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం

చింతపల్లి అక్టోబర్ 25 నిజం చెపుతాం.

మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో బన్నె సోమమ్మ అకాల మరణం చందడంతో శుక్రవారం మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం వారి మృతి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం.మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు,మాల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గౌని జంగయ్య,గీత కార్మికుల అధ్యక్షుడు గౌని రవి, మాజీ ఎంపీటీసీ పొగాకు సోమప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కురుమేటి రామకృష్ణ, పొలమోని శేఖర్,అనంతుల వెంకటయ్య,ఏకుల జంగయ్య,ముద్దం శేఖర్,బుర్రి యాదయ్య,చికొండ లాలయ్య,మురళి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన నిర్వహించి బీసీలకు విద్యా,ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచాలి



-బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్ గారికి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ అక్టోబర్ 25 (నిజం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన సర్వేను వేగవంతం చేసి బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజ్వేషన్లను కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో బీసీ కమీషన్ ఛైర్మన్ నిరంజన్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు సమగ్ర కులగణనపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలని మీడియా ద్వారా ప్రతి పల్లెకు,ప్రతి బస్తికి చేరుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించడానికి కమిషన్ ప్రణాళిక రూపొందించాలని వారు కోరారు . బీసీ కమిషన్ ని కలిసిన వారిలో తెలంగాణ కల్లు గీత వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్న గౌడ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్య, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి,ఉపాధ్యక్షురాలు సంధ్య పాల్గొన్నారు

## ఇందిరమ్మ గ్రామ మరియు పురపాలక సంఘ వార్డుకమిటీలలో అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలి



శాసనసభ్యులు ఏకపక్షంగా నియమించే కమిటీల విషయాన్ని వ్యతిరేకిస్తున్నాం

సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 25(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి మండల పట్టణ సమితిల సమావేశం కామ్రేడ్ చొప్పరి సత్తయ్య అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వచించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సిపిఐ కార్యదర్శి గోదా శ్రీరాములు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యాదాద్రి జిల్లాలోని 17 మండలాలలో మరియు పురపాలక సంఘ వార్డులలో ప్రభుత్వం ఇందిరమ్మ గ్రామ కమిటీలు వేస్తున్నాయి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత,సిపిఐ భువనగిరి మండల కార్యదర్శి మరిపెల్లి రాములు, భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య,మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు, బబ్బురి అంజమ్మ, కౌన్సిల్ సభ్యులు కూరాకుల అబ్బులు, పట్టణ కార్యవర్గ సభ్యులు చింతల పెంటయ్య, కౌన్సిల్ సభ్యులు ఏదునూరి శంకర్, నాగపురి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు అధైర్య పడకండి ఇది రైతు ప్రభుత్వం -బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 25 (నిజం న్యూస్)

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మరియు మిర్యాలగూడ మండలాల్లో అకాల వర్షాల కారణంగా జరిగిన విపరీత నష్టంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ నేపథ్యంలో, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తమ కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ అధికారులతో కలసి పంట పొలాలను సందర్శించి రైతులకు ధైర్యం చెప్పారు. పంట నష్టాన్ని పరిశీలించిన అనంతరం, ఆయా ప్రాంతాల్లో రైతులను పరామర్శిస్తూ వారికి తగిన నష్టపరిహారం అందించేలా ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, “రైతులెవ్వరూ అధైర్య పడకండి. ఇది రైతు ప్రభుత్వం. అన్నం పెట్టే రైతన్నకు మేము ఎల్లప్పుడూ అండగా నిలుస్తాము,” అని హృదయపూర్వకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొన్నారు, గ్రామీణుల సమస్యలను సమర్థవంతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నారు.

# భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఘనంగా సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 25(నిజం చెపుతాం)

భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కు మరియు మార్కెట్ డైరెక్టర్లకు భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నూతనంగా నియమించబడిన మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు,మార్కెట్ డైరెక్టర్లు చిన్నం శ్రీనివాస్ పిట్టల రజితకు భువనగిరి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారిని సన్మానించడం జరిగింది. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. నూతనంగా నియమించబడ్డ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల శ్రేయస్సుకోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి నుచ్చు నాగయ్య యాదవ్,మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య, యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బింగి బిక్షపతి,చుక్క స్వామి,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్,బొల్లేపల్లి అశోక్,మంగ ప్రవీణ్, ఏడు మేకల మహేష్, ఉడుత ధనకోటి,గంగదేవి రవి,పిట్టల వెంకటేశం, ఆంజనేయులు కొండమడుగు అశోక్, కనకుంట్ల సురేష్, కనుకుంట్ల కొండలు లకావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు లిమీట్ యువర్ యస్.పి కార్యక్రమం




చింతపల్లి పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పి .శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ...

చింతపల్లి అక్టోబర్ 25 నిజం చెపుతాం.

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా చింతపల్లి పోలీసు స్టేషన్లో బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీసు స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నల్లగొండ జిల్లా ఎస్పీ . శరత్ చంద్ర పవార్ తెలిపారు.. ఈరోజు శుక్రవారం చింతపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.. చింతపల్లి మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలు ఎస్పీ గారిని స్వయంగా కలిసి దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డి.ఎస్.పి. గిరి, నాంపల్లి సిఐ. నవీన్ కుమార్, చింతపల్లి ఎస్సై బి .యాదయ్య , తదితరులు ఉన్నారు.

## డి సి సి వ్యాఖ్యానాలను ఖండించిన మిర్యాలగూడ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు




మిర్యాలగూడ అక్టోబర్ 25 (నిజం న్యూస్)

స్థానిక బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం మిర్యాలగూడ నందు నిర్వహించిన మీడియా విలేకరుల సమావేశములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ వ్యాఖ్యానాలను బీ ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది.. నిన్న నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసన సభ్యులు అయిన గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారిపై మరియు ఇతర బీ ఆర్ ఎస్ మాజీ శాసన సభ్యుల పై అనుచిత వ్యాఖ్యానాలు చేయడ0 వెనకాల కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి హస్తం ఉన్నదని, ఇటువంటి ఆడంగి రాజకీయాలు చేయడం ద్వారా కోమటిరెడ్డి వెంకట రెడ్డి నీచ రాజకీయాలకు ఒడిగట్టడం సబబు కాదని విమర్శించారు.ఈ కార్యక్రమములో బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంగోతు హాతీరాం నాయక్, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, ధీరావత్ రవి నాయక్ నాయకులు ధనావత్ ప్రకాష్ నాయక్, సచిన్ నాయక్, సాధినేని శ్రీనివాస రావు, మాలావత్ రవీందర్ నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ధీరావత్ పాచ్చు నాయక్, మాలావత్ బాలశంకర్ నాయక్, వా0కుడోతు రవీందర్ నాయక్, దస్రు నాయక్, రమావత్ వినోద నాయక్, వా0కుడోతు రమేష్ నాయక్, రవి నాయక్, షేక్ ఫయాజ్, పున్నా నాయక్, రమేష్ నాయక్, ఏడుకొండలు, జెట్టి లింగయ్య, తలకొప్పుల సైదులు, చెన్నబోయిన వీరయ్య, కే. సైదులు మరియు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాటమయ్య రక్షక కిట్లు అందజేసిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



కాన్స్టెన్సీ ఇంచార్జ్ అక్టోబర్ 25 (ని జం న్యూస్)

గీత కార్మికులకు కాటమయ్య కిట్ల తో పూర్తి రక్షణ ఉంటుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీరురెడ్డి అన్నారు .సాగర్ నియోజకవర్గంలో ఆయా మండలాలకు చెందిన గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన కాటమయ్య రక్షక కిట్లను శుక్రవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు .ఈ సందర్భంగా జై వీర్రెడ్డి మాట్లాడుతూ గతంలో గీత కార్మికులు కళ్ళు గీసే సమయంలో ప్రమాదవశాత్తు మోకు తెగి ప్రమాదాలకు గురయ్యారని తద్వారా శాశ్వతంగా అంగ వైకల్యం చెంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు గీత కార్మికులకు పూర్తి రక్షణ కవచంగా హైదరాబాద్ ఐఐటీ విద్యార్థులు కాటమయ్య కిట్లు తయారు చేశారని వాటి ద్వారా ప్రమాదం జరగకుండా రూపొందించడం గొప్ప విషయం అన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ప్రమాద బీమా తో పాటు ఆర్థిక భరోసా కల్పిస్తుందని ,మొదట విడుదగా 100 కిట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు విడతల వారీగా కల్లుగీత కార్మికుల అందరికీ సభ్యత్వంతో సంబంధం లేకుండా పంపిణీ చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు,తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అంకతి సత్యం ,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ ,మండల పార్టీ అధ్యక్షులు ,కాకునూరి నారాయణ గౌడ్ , కుందూరు వెంకట్ రెడ్డి ,కృష్ణా నాయ క్ ,భాస్కర్ నాయక్ , వెం పటి శ్రీనివాస్, రాజా రమేష్ యాదవ్ ,ఆంజనేయులు ,ప్రసాద్ ,హాలియా ఎక్సైజ్ సీఐ కల్పనా ఎస్సై సిబ్బంది తదితరులు ఉన్నారు

## నిరుపేదలకు వరం సి.యం సహాయ నిధి ఎమ్మెల్సీ కోటిరెడ్డి??



కాన్స్టెన్సీ ఇంచార్జ్ అక్టోబర్ 25 (నిజం న్యూస్)

నల్లగొండ జిల్లా

నాగార్జునసాగర్ నియోజకవర్గం....

హాలియా పట్టణ కేంద్రంలో.... అనన్య వెంచర్ నందు.... నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 23 మంది కి 6,48,500/- రూపాయల విలువ గల %జవీ=ఖీ% చెక్కులను పంపిణీ చేసిన...

లిబినల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి బి

ఎమ్మెల్సీ సహకారంతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో.....నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ సంఘం అధ్యక్షులు వర్ర వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మెన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి,నిడమనూరు పిఏసీయస్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్, హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు,10వ వార్డ్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు బందిలి పెద్ద సైదులు,3వ వార్డ్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు రావులపాటి ఎల్లయ్య,జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు హబ్దుల్ హాలీం,అంజద్ ఖాన్, హజారి గూడెం తాజా మాజీ ఉపసర్పంచ్ జలీల్, అనుముల మండల ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ హుస్సేన్, మక్బుల్, త్రిపురారం మండల నాయకులు సత్యనారాయణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఆవుల సైదులు యాదవ్, కొట్టాల శీను, సికేయూత్ అధ్యక్షులు బండి రమేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్దిమడుగు మార్క్, పెద్దవూర కెవిబిఆర్ యువసేన నాయకులు ఉదయ్, కంచుకొమ్ముల నరసింహ, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండల విలేకరుల నూతన కమీటీ ఎన్నిక



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 25,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలోని నూతనంగా విలేఖరుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సమావేశానికి నిజం రిపోర్టర్ సింగం కృష్ణ అధ్యక్షతన జరిగింది.ఆయన మాట్లాడుతూ సమాజాన్ని వెలికి తీసే అటువంటి ప్రయత్నం చేసేటటువంటి కార్యక్రమాన్ని కేవలం విలేఖరులకే సాధ్యపడుతుందని అన్నారు.మండలంలోని అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు తమ శ్రమ ఫలితాల ద్వారానే నేడు రూపురేఖలు మారుతున్నాయని అన్నారు.చిన్న పెద్ద అనే పత్రికల ద్వారా నేడు సమాజంలో జర్నలిస్టులు అవమాన పరిచే లాగా ప్రయత్నం చేస్తున్నటువంటి కొంతమంది వ్యక్తులను వారు చిన్న పత్రిక పెద్ద పత్రిక అనే తేడా తారతమ్యం లేకుండా చూసుకోవాలి అన్నారు.అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందిని తెలిపారు.అధ్యక్షులుగా రేవనపల్లి బుగ్గ రాములు.ఉపాధ్యక్షులుగా చిలుకూరి శ్రీనివాస్,సింగం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గజం శ్రవణ్ కుమార్,సహాయ కార్యదర్శిగా చిలువేరు జంగయ్య,క్రైసర్, కోశాధికారిగా పల్లె వెంకట్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు ఆందోజు వెంకటాచారి,పిట్ట కృష్ణ,మంధుగుల సాయికిరణ్,పుష్కగుల గిరి, పాత్రికేయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియాన్ని అందజేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి



మోటకొండూరు: అక్టోబరు 25(నిజం చెపుతాం)

ఇటీవల అనారోగ్య కారణంగా ఆకస్మిక మరణించిన ఇప్ప ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్నివేళలా అండగా ఉంటానని పన్నాల మల్లారెడ్డి ఫౌండేషన్ చైర్మన్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి భరోసాని కల్పిస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాజుల బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి అలేటి నాగరాజు,మండల యువమోర్చ అధ్యక్షులు భూమాండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగరం ప్రదీప్,సీనియర్ నాయకులు గడ్డం రమేష్, భూమండ్ల మురళి, పన్నీరు గంగాధర్, బీరకాయలు ఈశ్వర్, బీరకాయల సిద్దు, బీరకాయల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణా కార్యక్రమం



అడవిదేవులపల్లి:అక్టోబర్ 25(నిజం న్యూస్)

గ్రామ మంచినీటి సహాయకులకు త్రాగునీటి యొక్క ప్రాముఖ్యత కలుషిత నీరు త్రాగుటవలన మనకు సంభవించే ఆరోగ్య సమస్యల మీద శిక్షణ ఇవ్వటం జరిగింది.అదే విధంగా త్రాగునీరు కలుషితం కాకుండా, తీసుకోవలసిన జాగ్రత్తలు, క్లోరినేషన్ చేసే విధానము గురించి త్రాగునీటిని నాణ్యత పరీక్షల గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్ డబ్ల్యు ఎస్ డిఈఈ ఎం.వెంకటరెడ్డి, మిషన్ భగీరథ డిఈఈ ఎండి. మొజాయుద్దీన్ అన్వర్,మండల ఏఈ వి.చిన్ని నాయక్, వై.ఏఈఈ సుస్మిత,ఏఈఈ ఎస్. సింధు,

ఏఈఈ ఆర్.దినేశ్ కుమార్,నీటి నాణ్యత పరీక్ష కేంద్ర సిబ్బంది జి.క్రాంతి కుమార్,జి మధు,వై శ్రీనివాస్,మిషన్ భగీరథ హెల్పర్స్ గ్రామ మంచినీటి సహాయకులుతదితరులు పాల్గొన్నారు.

## బస్వాపురం ప్రాజెక్టుకు 500 కోట్లు కేటాయించి వెంటనే పూర్తి చేయాలి



నిర్వాసితులకు వెంటనే నష్ట పరిహారం పూర్తి స్థాయిలో చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 25(నిజం చెపుతాం)

బస్వాపురం రిజర్వాయర్ కు 500 కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని,ముంపునకు గురైన నిర్వాసితులకు వెంటనే పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి, పునరావాసం కల్పించి, ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.శుక్రవారం మండల పరిధిలోని వడపర్తి గ్రామంలో సిపిఎం భువనగిరి మండల 8వ మహాసభ కామ్రేడ్ పల్లెర్ల బిక్షపతి నగర్,కామ్రేడ్ కొల్లూరి పోచయ్య,కామ్రేడ్ బండారి యాదగిరి ప్రాంగణంలో పల్లెర్ల అంజయ్య,దయ్యాల లక్ష్మి అద్యక్షత జరుగగా మహాసభ ప్రారంభ సూచికంగా సీనియర్ నాయకులు పాండాల మైసయ్య పార్టీ జెండాను ఆవిష్కరించినారు.అనంతరం సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరియు అమరవీరులకు సంతాపాన్ని ప్రకటిస్తూ నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు పాల్గొని మాట్లాడగా ఇంకా మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటి సభ్యులు సిల్వేరు ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, పాండాల మైసయ్య, ఎల్లయ్య,కొండాపురం యాదగిరి,చొక్క కుమారి,దయ్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి జవాన్లు..



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 25(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణానికి చెందిన తాండ్ర రవి కుమార్ ఐటీబిపీ 43 బెటాలియన్ హిమాచల్ ప్రదేశ్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న జవాన్ రవి కుమార్ హైద్రాబాద్ లోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈ నెల 21 కన్నుమూశాడు. జవాన్ కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఐటీబిపి తెలుగు జవాన్లు 71 వేలు,రిటైర్డ్ ఐటిబిపి జవాన్లు 31వేలు,ఖమ్మం సిపిఎఫ్ 10 వేలు ఇచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. లక్ష రూపాయలకు పైగా సేకరించి భువనగిరి టౌన్ సిఐ సురేష్ కుమార్, మాజీ సీఎపిఎఫ్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు. జవాన్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి జవాన్లను పలువురు ప్రశంసలు తెలియజేస్తున్నారు.

## యాదాద్రీశుడీ సేవలో మంత్రి కోమటిరెడ్డి సతీమణి సబిత




యాదగిరిగుట్ట,అక్టోబర్25(నిజంచెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని శుక్రవారం సాయంత్రం రోడ్లుభవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సబితారెడ్డి సందర్శించారు.ప్రధాన ఆలయంలోని స్వయంభులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా.. ఆలయ ఈఓ భాస్కర్ రావు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.

## తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమారు సన్మానించిన డీజే ఎఫ్ సభ్యులు...



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 25 నిజం చెబుతాం

తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం స్థానిక డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు కాపాడుతానని పేదలకు న్యాయం చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో డీజే ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య మండల అధ్యక్షులు గుండ గాని రాము కోశాధికారి ఇరుగు సైదులు సభ్యులు గుండ గాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీస్ ఓపెన్ హౌస్




సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 25 నిజం చెపుతాం న్యూస్

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ ను కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విద్యార్థులకు పోలీసు విధులు, విధానాలు వివరించారు. ఆయుధ ప్రదర్శన చేసి సమాజంలో శాంతి భద్రత రక్షణలో ఆయుధాల వినియోగం గురించి వివరించారు. కేసుల దర్యాప్తులో క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు, బాంబ్ స్క్వాడ్ విధులు వివరించారు. మహిళల రక్షణలో షీ టీమ్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, ఆర్ డీస్పీ నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఐ నారాయణ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల గణనతోటే సామాజిక న్యాయం



### బిసి హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళి పాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్య

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 25 నిజం చెపుతాం న్యూస్

నరేంద్రమోదీ ప్రభుత్వం జనగణనలో కుల గణన చేపట్టి పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టేలా చర్యలు తీసుకోవాలని తద్వారా సామాజిక న్యాయం లభిస్తుందని బి.సి.హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు ఆయన పెన్ పహాడ్ మండల కేంద్ర%శీ%లో .....విలేకరుల తో మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన తరగతి వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువ శాతం ఉన్నారని,జనాభాలో వారి నిష్పత్తికి తగిన ప్రయోజనాలు అందక నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బిసిలకు విద్యా, ఉద్యోగ,సామాజిక, ఆర్థిక,రాజకీయ రంగాలలో సమానమైన వాటా ఇవ్వాలని అన్నారు.విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడానికి అబ్య%శీ%తరాలు ఏమిటో చెప్పాలని కేంద్రాన్ని ప్రశ్నించారు.ఎస్సి ఎస్టీ ల మాదిరిగానే చట్ట సభల్లో బిసి లకుకూడ రిజర్వేషన్లు కల్పించాలని,కులాల వారిగా జనాభా లెక్కలు లేక పోవడం వల్ల బిసిల సంక్షేమం వారి అభివృద్ధి కోసం ఉద్దేశించిన పథకాల అమలు కూడా సరిగ్గా జరగలేదని అన్నారు.బిసి కుల గణన కోసం హక్కుల సాధన కోసం పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా భవిష్యత్ లో బలమైన బిసి ఉద్యమాన్ని నిర్మిస్తామని ధనుంజయ నాయుడు హెచ్చరించారు. కులంవారి జనగణన చేయడం ద్వారా రిజర్వేషన్లపై ఉన్న 50% పరిమితి తొలగిస్తూ చట్టం చేయవచ్చని కుల గ్రూపుల నుండి వస్తున్న ఏకపక్ష డిమాండ్లలను ప్రభుత్వాల చపలచిత్త నిర్ణయాలను విడ మరచిచూడడానికి కులం వారి డేటా ఎంతో అవసరం అని ఉజ్జాయింపు డేటాపై ప్రభుత్వాలుఆధారపడరాదని అభిప్రాయపడ్డారు . ఆయన వెంట బీసీ నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య తునికి పాటి మల్లాచారి సురోజు సీతారాములు సీలోజు సురేంద్ర చారి చిలకరాజు శ్రీను తదితరులు ఉన్నారు

## బూరుగడ్డ దేవాలయంలోగోమాత పూజ

హుజూర్ నగర్ అక్టోబర్ 25 నిజం చెపుతాం



శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును,గోపూజ కార్యక్రమం జరిగినది, లిఅనంతరం దేవాలయంలో అత్యంత వైభవంగా భజన కార్యక్రమం జరిగినది, ఈరోజు గోపూజ కు సహకరించిన భక్తులుపాశం లక్ష్మిరెడ్డి ధర్మపత్ని సరిత దంపతులు, మరియు సత్యవతి,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు యరగాని గోపాలం, గడ్డం సత్యనారాయణ, గంగాధర్, లచ్చిరెడ్డి, వీరస్వామి, వెంకటేశ్వర్లు, సాక్కుబయమ్మ, అనసూర్యమ్మ, లక్ష్మి, భారతమ్మ, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కొడారి లత మల్లేష్...



తుర్కపల్లి,అక్టోబర్ 25(నిజం చెపుతాం ) :

యాదాద్రిభువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన సోన్నాయిల గణేష్ గురువారం రాత్రి మాధపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందటం తో ,విషయం తెలుసుకున్న మల్కాపూర్ గ్రామానికి చెందిన కోడారి లత మల్లేష్ యాదవ్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, 20 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందచేశారు.అతి చిన్నవయసులోనే గణేష్ మృత్యువాత పడటం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సోన్నాయిల శంకరయ్య, ఆకుల బాలయ్య,తోడేటి వెంకటేశం, గోనె మధు,ఆనంద్ చారి, పిడుగు శ్రీను,మేకల లావణ్య, సిద్దయ్య సోన్నాయిల రఘు, సోన్నాయిల నర్సయ్య,కర్ణాకర్, గోపి,ఉపేంద్ర, పెంటయ్య,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెం గ్రామంలో జిల్లా వైద్యా శాఖ అధికారి



సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 25 నిజం చెపుతాం న్యూస్

ఆకస్మిక పర్యవేక్షణ నిర్వహించారు. ఈ గ్రామంలో ఇంతవరకు తగ్గని నీళ్ల విరోచనాలతో బాధపడుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకుని చికిత్స పొందుతున్న అటువంటి వారిని పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంపిణీ చేస్తున్నటువంటి మందుల గురించి అడిగి వివరాలను తెలుసుకోవడం జరిగినది. అక్కడ ఉన్న త్రాగునీటి వసతి నీటి సరఫరా పైపులైను లీకేజీలు పరిసరాల పరిశుభ్రత గురించి నీళ్ల విరోచనాలు కలగడానికి కారణాలు తగ్గకపోవడానికి గల కారణాలను వైద్య సిబ్బందితో చర్చించడం తో పాటు కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నటువంటి మెడికల్ క్యాంపులో నిర్వహిస్తున్న మందులను గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది. మరణించిన వారి వివరాలు కారణాలుస్థితిగతులను తెలుసుకోవడం జరిగినది పూర్తిగా నీళ్ల విరోచనాలు అదుపులోనికి వచ్చేవరకు మెడికల్ క్యాంపు నిర్వహించేలా వైద్య సిబ్బందికి సూచనలు ఇంటింటి సర్వే నిర్వహించి నీళ్ల విరోచనాలు మొదటి దశలో ఉన్న వారిని గుర్తించి ఎప్పటికప్పుడు మెడికల్ క్యాంపు వద్ద వారికి చికిత్స అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది. మల్లారెడ్డిగూడెంలో కూడా పర్యటించి చికిత్స పొందుతున్న వారితో ముచ్చటించి కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగినది. ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులలో తనిఖీ నిర్వహించి తగు సలహాలు సూచనలు వైద్య సిబ్బందికి హెచ్చరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ నిరంజన్ కోదాడ ఇతర వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఆన్లైన్ యాప్ లో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నష్టపోవద్దు



అప్పులు తెచ్చి ఆర్థిక సమస్యల్లో కోరుకుపోవద్దు

ఆన్లైన్ మోసాలపై మండల ప్రజలు తగిన జాగ్రత్త వహించాలి .ఎస్సై ప్రవీణ్ కుమార్%ి

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 25 నిజం చెపుతా%శీ% న్యూస్

సామాజిక మాధ్యమాల వేదికగా విపరీతంగా పుట్టుకొస్తున్న ఆన్ లైన్ యాప్ లో ఆర్థికంగా పెట్టుబడులు పెడితే తిరిగి రెట్టింపు నగదు వస్తుందని అపోహలని మండల ప్రజలు ఎవరు నమ్మి మోసపోవద్దని మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, మండలంలో ఈ మధ్యకాలంలో ఆర్జిఏ యాప్ పేరుతో ప్రజలు పెద్ద ఎత్తున సమూహంగా ఒకరి నుండి మరొకరు అత్యాశకు పోయి వేల రూపాయలు అప్పులు తీసుకువచ్చి ఆర్థికంగా పెట్టుబడులు పెట్టారని తీరా చూస్తే రెండు రోజుల క్రితం ఆర్జిఏ యాప్ సంస్థ ఎత్తివేయడంతో మండల ప్రజలు గగ్గులు పెడుతున్న పరిస్థితి మన కళ్ళ ముందు కనిపిస్తుందని, కావున నేటి ప్రస్తుత పరిస్థితుల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకునే అనేక సోషల్ మీడియా యాప్ లు నడుపుతున్న సంస్థలు ప్రజల్ని మోసం చేసేందుకు రకరకాల పద్ధతుల్లో ప్రయత్నిస్తుంటారని, మండల ప్రజలు తగిన జాగ్రత్త చర్యలతో అత్యాశకు పోయి సోషల్ మీడియా వేదికగా వచ్చే ఆన్లైన్ యాప్ ల నందు ఎలాంటి పెట్టుబడులు పెట్టడం గాని లేదా ఇతర ఆర్థిక లావాదేవీలు కొనసాగించడం కానీ చేయవద్దని వారన్నారు, ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఇలాంటి యాపుల్లో చేరాలని ప్రచారం చేసిన ఒత్తిడి తెచ్చిన వారి వివరాలని స్థానిక పోలీసులకు అందించాలని , అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బుని ఇలాంటి ఆన్లైన్ యాప్ లో పెట్టుబడి పెట్టి సంస్థలు బోర్డులు తిప్పేసిన తర్వాత తీవ్రంగా నష్టపోయి ప్రజలు ఆర్థిక సమస్యల్లో కోరుకపోవద్దని వారు సూచించారు.

## ఎస్సీ వర్గీకరణ చేయకుండా డీఎస్సీ నియామకాలు సరికాదు



ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 25 నిజం చెపుతా%శీ% న్యూస్

ఎస్సీ వర్గీకరణ చేయకుండా డీఎస్సీ నియామకాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం సరియైనదికాదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం పద్మశాలి భవన్ లో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశానుసారం ఈనెల 26 న ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేయాలని కోరారు. వచ్చే నెల మూడో తారీఖున జరిగే రాష్ట్ర కమిటీ సమావేశానికి మండల జిల్లా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగలి లు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల విజ్ఞప్తి మేరకు ఎస్సి ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు రాష్ట్రాలవారిగా విభజన చేసుకోమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని ఈ తీర్పును అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలు చేస్తానని నిండు అసెంబ్లీలో చెప్పి మాట మార్చి వర్గీకరణ చేయకుండానే డీఎస్సీ నియామకాలు చేయడం వలన మాదిగ, మాదిగ ఉపకులాలకు తీవ్ర నష్టం జరిగిందని ఇప్పటికైనా కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వర్గీకరణ ప్రక్రియ వెంటనే అమలు చేయాలని,అంబేద్కర్ సహాయనిధి పథకం ద్వారా 12 లక్షల రూపాయలు దళిత కుటుంబాలందరికి అందించాలని సి .ఎం రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కమిటీ పక్షాణ విజ్ఞప్తి చేయుచున్నాన్నామని అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్యమాదిగ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తాల సైదులు మాదిగ, హుజూర్నగర్ నియోజకవర్గ పెద్ద పంగ కాటయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో పేదలకు...న్యాయం జరగదా??

- ఈ కేసులో.. ఉన్నత పోలీసు అధికారులదే.. పెద్దన్న పాత్ర.
- 20 రోజులు గడుస్తున్న ...కొలిక్కి రాని సంఘటన.
- దర్జాగా గ్రామంలో తిరుగుతున్న... పెద్ద మనుషులు.
- న్యాయం కోసం.. జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేసిన బాధితురాలు



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 17 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామంలో స్థానిక పెద్ద మనుషులు పంచాయితీ లో భాగంగా ఓ వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించగా అవమానానికి గురై పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగి 20 రోజులు కావస్తున్న నేటి వరకు కూడా పూర్తిస్థాయిలో విచారణ చేయకపోగా, రాష్ట్ర, జిల్లా స్థాయి పోలీసులు అధికారులు పెద్దమనుషులకు అండదండగా ఉండడంతో పేదలకు న్యాయం జరుగుట లేదని శుక్రవారం రోజున జిల్లాస్థాయి పోలీస్ అధికారికి వినతి పత్రం అందజేస్తూ, న్యాయం జరిపించాలని కోరిన కుటుంబ సభ్యుల ఆవేదన ఆలస్యంగా వెలుగు చూసింది. తూర్పు గూడెం గ్రామం కుమ్మరి కులానికి చెందిన తాడూరి కృష్ణయ్య33 అదే గ్రామానికి చెందిన కాసురా బోయిన రేణుకతో అక్రమ సంబంధం ఉన్నదని స్థానిక గ్రామ పెద్ద మనుషులైన చిట్యాల రాఘవరెడ్డి తొట్ల శ్రీనివాస్ చెల్లగుల్ల వెంకన్న చల్లగుల్ల రాములమ్మ అవిలయ్య లు, రేణుకతో కావాలని పోలీస్ స్టేషన్లో ఈనెల 15న ఫిర్యాదు చేయించారు. దీనితో మనస్థాపానికి గురై తన వ్యవసాయ భాగవద్దకు వెళ్లిన కృష్ణ పురుగుల మందు తాగి అపస్మారస్థితికి చేరుకున్నాడు. దీన్ని గమనించిన కుటుంబీకులు హుటాహుటిన మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట ఏరియా దావకానకు తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 16 రాత్రి కృష్ణయ్య మృతి చెందాడు. కృష్ణయ్య జరిగిన సంఘటన మొత్తం రికార్డు చేసి సూర్యాపేట జడ్జికి ఇచ్చినట్లు సమాచారం. దీనితో భార్య అనిత పెద్దమనుషులు కావాలని తన భర్త పై అక్రమ సంబంధం ఉన్నట్లు మోపుతూ, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించారు. దీనితోనే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, పెద్ద మనుషులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీనితో జరిగిన సంఘటనపై తుంగతుర్తి ఎస్సై ఏడుకొండలు పూర్తిస్థాయిలో విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా నేడు గ్రామాల్లో చిన్న చిన్న పంచాయతీలు లక్షల రూపాయలు ఏ కర్ణం పెట్టించి, ఆనందాలు పొందుతూ, డబ్బుల కోసం కక్కుర్తి పడడంతో అమాయక ప్రజలు మృతి చెందడం గమనార్హం. జరిగిన సంఘటనపై మొదటగా స్థానిక పోలీస్ అధికారులు హడావుడి చేసి, తదనంతరం రాష్ట్ర జిల్లా స్థాయి పోలీస్ అధికారుల నుండి సిఫారసు రావడంతో మేమేమీ చేయలేము అని చేతులెత్తేశారు. ఈ సంఘటన జరిగి 20 రోజులు గడుస్తున్న నేటి వరకు స్థానిక పోలీసు అధికారులు, ఎటువంటి చర్యలు పూర్తిస్థాయిలో తీసుకోలేదని మృతి చెందిన తాడూరు కృష్ణయ్య భార్య అనిత, కుటుంబ సభ్యులు పైన పేర్కొన్న పెద్ద మనుషులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్పీ ఆఫీసులో వినతి పత్రం అందించడం గమనార్హం. గ్రామంలో ప్రస్తుతం పెద్ద మనుషులు తిరుగుతూ ఉండగా, నోట్ల కట్టలు ఇస్తే సామాన్యులకు న్యాయం జరగడం కష్టంగా మారిందని గ్రామస్తులు మేధావులు గుసగుసలాడుతున్నారు. జరిగిన సంఘటనపై రాష్ట్ర పోలీస్ అధికారులు విచారణ జరిపించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు....

## ఏఐటీయూసీ 105వ ఆవిర్భవ దినోత్సవాన్ని జయప్రదం చేయండి




హుజూర్ నగర్ అక్టోబర్ 25 నిజం చెపుతాం

ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు పిలుపు

ఈనెల 31 నుండి వచ్చేనెల 5 వరకు ఏఐటియుసి వారోత్సవాలను 105 వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు నేడు ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం హుజూర్ నగర్ లోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా మేకల శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ 1920అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టడంలో కార్మికులను ఐక్యం చేయడంలో కీలకపాత్ర వహించిందని స్వతంత్ర అనంతరం కార్మికుల హక్కుల సాధన కోసం అనునిత్యం పోరాడుతున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు అలాంటి ఏఐటియుసి కార్మిక సంఘం 105వ ఆవిర్భావ దినోత్సవాలను వాడవాడిన కార్మికులందరూ జరుపుకోవాలని ఆ పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం ఉపాధ్యక్షులు బొంకూరి శ్యామ్ సుందర్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేట్ హెయిర్ సెలూన్ను వ్యతిరేకిస్తూ...



మున్సిపల్ చైర్మన్ కివినతి పత్రం అందజేస్తున్న నాయి బ్రాహ్మణులు.

నేరేడుచర్ల 25 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్లలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న కార్పొరేట్ హెయిర్ సెలూన్ను వ్యతిరేకిస్తూ శుక్రవారం నాయిబ్రహ్మణుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ బచ్చుకలూరి ప్రకాష్కు వనతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు మొగరాల వాసు మాట్లాడుతూ కార్పొరేట్ హెయిర్ సెలూన్కు అనుమతులు ఇచ్చి అదే వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల పొట్ట కొట్టొద్దు అన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీను, నాగయ్య, లక్ష్మణ్, ఉదయ్, వీరస్వామి, రాంప్రసాద్, వెంకన్న, శివ, నాగరాజు, సతీష్, ఉపేందర్, కార్తీక్, నాగరాజు, వీరబాబు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కే.సి .గుప్తా వర్ధంతి



వాసవి వనిత క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల 25 (నిజం చెపుతాం న్యూస్):

వాసవి క్లబ్ వ్యస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్త వర్ధంతిని శుక్రవారం నేరేడుచర్ల వాసవి, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్లో లో కేసి గుప్తా చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్లు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, వనితా క్లబ్బు అధ్యక్షురాలు గెల్లి లక్ష్మి ప్రసన్న, ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, చెరుకు కవిత, కోశాధికారులు తాళ్ళూరి శ్రీనివాస్, గరిణె జ్యోతి, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, నటరాజ్, గరిణె ప్రసాద్, పరమేశం, రాము, పుల్లయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణలో సూర్యాపేట భేష్

**పురపాలక సంఘము**



సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 25 నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేట పట్టణంలో సాలిడ్ వెస్ట్ మెంట్ నిర్వహణ లో భాగంగా అవలంబిస్తున్న నూతన పారిశుద్ధ్య విధానాన్ని పురపాలక పరిపాలన శాఖా సంచాలకులు ,తెలంగాణ రాష్టం వారి ఆదేశంల మేరకు సూర్యాపేట పట్టణాన్ని శుక్రవారంరోజున ఖమ్మం జిల్లా మధిర ,వైరా,సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్ నగర్,నేరేడు చర్ల, తిరుమల గిరి మున్సిపల్ కమిషనర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్లు, సందర్శించి అభినందించారు ఈసందర్భంగా పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన గల సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మురికి నీటిని ట్రీట్ మెంట్ చేసే విధానాన్ని అధ్యయనము చేశారు.. అక్కడ వున్న ఇంజనీర్లను ట్రీట్ మెంట్ చేసే విధానాన్నిఅడిగితెలుసుకున్నారు. మరియు బాలెంల డంపింగ్ యార్డ్ ను సందర్శించి డంపింగ్ యార్డ్ లో నిర్వహిస్తున్న సెమి ఆటో మీటర్ సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మిక్సుడ్ వెస్ట్ చెత్తను సెగ్రి గ్రేషన్ చేయు విధానాన్ని వేరు చేసిన తర్వాత చెత్తను స్టోరేజ్ చేయు విధానాన్ని పరిశీలించారు,అనంతరం జమున నగర్ డంపింగ్ యార్డ్ లో తడి - పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని మరియు వాన పాములు ఉత్పత్తి అయ్యే విధాన్నాన్ని అధ్యయనం చేశారు మరియు ప్లాస్టిక్ వెస్ట్ క్యారీ బ్యాగులను శుద్ధి చేసి గ్రెన్డింగ్ చెసి ప్లాస్టిక్ షడ్డర్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ ను ముడి పదార్థంగా చేసి తయారు చేస్తున్న టైల్స్, ఇటుకలు తయారి విధానాన్ని పరిశీలించారు.ప్లాస్టిక్ ముడిపదార్థాన్ని పైపుల తయారీకి అమ్మడం జరుగుతున్నది అని వాటి ద్వారా మున్సిపాల్టీకి ఆదాయం సమకూరుతుంది అని మున్సిపల్ చైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ కమీషనర్ బి. శ్రీనివాసుతెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా కమీషనర్ చింతావేణు,మధిర కమీషనర్ సంపత్,కోదాడ కమీషనర్ రమాదేవి, హుజూర్ నగర్ కమీషనర్ యాకుబ్ పాషా,తిరుమల గిరి కమీషనర్ బుచ్చిబాబు,నేరేడు చర్ల కమీషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ డీ. ఇ.సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,హెల్త్ అస్సిటెంట్ సురేష్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బూరసతీష్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ జూనియర్ అస్సిటెంట్ లు ఎండి.గౌసుద్దీన్,ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్,ఇండ్ల మనోజ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంలో కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరిన సతీష్




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే కన్న కల వైపు అడుగులు

పెన్ పహాడ్ అక్టోబర్ 24 నిజం చెపుతాం:

మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామానికి చెందిన అత్యంత నిరుపేద, గీత కార్మిక కుటుంబానికి చెందిన గండు వెంకన్న యల్లమ్మల కుమారుడు గండు సతీష్ కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. కాగా సతీష్ గతంలో రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ రైల్వే ఉద్యోగానికి ఎంపికై సత్తెనపల్లి సెక్షన్లోని అనుపాలెం గ్రామంలో రైల్వే గేట్ మెన్ గా విధులు నిర్వర్తిస్తూ, తను చిన్ననాటి కోరిక ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలన్న కలను నిజం చేసుకోవడం కొరకు డీఎస్సీ ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యి ఇటీవల విడుదలైన డీఎస్సీ ఎస్జిటి ఫలితాల్లో జిల్లాలో 88 ర్యాంక్ సాధించి మండల పరిధిలోని చిన్నసీతారాం తండాలోని ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచరుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సతీష్ ను ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, చీదేళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు పరెడ్డి వీరారెడ్డి సన్మానించి మాట్లాడుతూ సతీష్ ని గ్రామంలోని నిరుద్యోగ యువత ఆదర్శంగా తీసుకొని ముందు,ముందు మరిన్ని ఉద్యోగాలు సాధించాలని, జీవితంలో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, విద్యావంతులు, సతీష్ కు అభినందనలు తెలిపారు. ఎక్కడో దూరంగా ఉండి రైల్వేలో ఉద్యోగం చేస్తున్న కొడుకు మండలంలోనే ఉపాధ్యాయునిగా చేరడంతో సతీష్ తల్లితండ్రులు గండు వెంకన్న యల్లమ్మల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నాయి బ్రాహ్మణులకు అరుదైన గౌరవం దక్కేది ఒక్క టీడీపీ లో నే



టీడీపీ నాయకులు మరియు రాష్ట్ర నాయీబ్రాహ్మణ సేవ సంఘము వర్కింగ్ ప్రసిడెంట్ వడ్డెమాన్ గోపాల్ ఆదోని అక్టోబర్ 25 (నిజంచెబుతాం)తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో అరుదైన గౌరవం దక్కిందని రాష్ట్ర నాయీబ్రాహ్మణ సేవ సంఘము వర్కింగ్ ప్రసిడెంట్ వడ్డెమన్ గోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో నాయి బ్రాహ్మణులకి అన్ని దేవాలయాల పాలకమండలిలో సభ్యుడుగా అవకాశం కల్పించే విధంగా క్యాబినెట్ మీటింగ్ లో తీర్మానం చేయడం జరిగినదన్నారు. చాలా పకడ్బందీగా ఏబిసి కులానికి నష్టం జరగకుండా. భవిష్యత్తులో నాయి బ్రాహ్మణులకి కూడా నష్టం ఏ విధంగా జరుగుకూడదని ఉద్దేశంతో మన కులం రాజకీయంగా ఎదగాలని, ఆర్థికంగా ఎదగాలని, సమాజంలో మన కులం వారికి కూడా గౌరవం దక్కలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు నాయి బ్రాహ్మణులకి అన్ని దేవాలయాల పాలకమండలిలో సభ్యులుగా అవకాశం కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణులు అందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాయి బ్రాహ్మణులు కులం భవిష్యత్తులో ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ వెంటనే నడుస్తుందని, రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ సోదరులందరూ టీడీపి వెంట నడుస్తామని మాటిస్తూన్నామన్నారు. ఇంకా వేరే నామినేట్ పోస్టుల్లో కూడా తమకు అవకాశాలు కల్పించాలని, కో ఆప్షన్ మెంబర్లుగా కూడా అవకాశం ఇవ్వాలని వడ్డెమన్ గోపాల్ శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టాలి



కాకినాడ అక్టోబర్ 25,(నిజం చెపుతాం ప్రతినిధి): జిల్లాలో ఆడ శిశువుల పట్ల వివక్షత జరిగే ప్రాంతాలలో భ్రూణ హత్యలను నివారించడంతో పాటు డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , డెకాయ్ ఆపరేషన్ చెయ్యాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వివేకానంద మీటింగ్ హాల్ నందు వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, మరియు డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ జిల్లా స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించు కోవడం చట్ట రీత్యా నేరమని, జిల్లా స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇంచార్గ్ డి.ఎం.హెచ్.ఒ డా. ఆర్. రమేష్, డీఐవో డా. కె.వి. సుబ్బ రాజు, డి.సి.హెచ్.ఎస్. , డా. ఎస్. స్వప్న, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఒ, డా. పి. సరిత, జి.జి.హెచ్. ఆర్.ఎం.ఒ డా. కె. అనిత, వుమెన్ పోలీసు స్టేషన్ డి.ఎస్.పి. ఆర్. రామచంద్ర రావు, డి.డి.ఐ.%డ% పి.ఆర్, డి. నాగార్జున, జి.జి.హెచ్. నుండి వచ్చిన హెచ్.ఒ.డి.లు, రేడియాలజీ, పిడియాట్రిక్ , గైనిక్, పేథాలజీ డిపార్టుమెంటు వారు, డా ఎస్. నందిశ్వరి, ఎన్.జి.ఒ లు ఎస్. అప్పల నాయుడు, పి. చక్రవర్తి , ఎం.డి. సఫురా , ఐ.సి.డి.ఎస్. శ్రీమతి ప్రవీణ మరియు డెమో ఘు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 28కేసులు నమోదు

కాకినాడ అక్టోబర్ 25 (నిజం చెపుతాం ప్రతినిధి) : కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఉత్తర్వులు ప్రకారము, కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు సారథ్యంలో, కాకినాడ పట్టణంలో , రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలని ఉద్దేశంతో కాకినాడ ట్రాఫిక్ 1%డ%2 పోలీస్ స్టేషన్ పరిధిలో, త్రాగి వాహనం నడుపుతున్న వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 28 కేసులను నమోదు చేశారు. ట్రాఫిక్ 1మరియు 2 పోలీసులువాహన తనిఖీలలో భాగంగా, తాగి వాహనం నడిపిన వాహనదారులకు 3వ స్పెషల్ జ్యుడీషియల్ 2 క్లాస్ మెజిస్టేట్ 28 మందిపై డ్రంక అండ్ డ్రైవ్ కేసులో 10మందికి 2 రోజులు శిక్ష, 18మందికి 10000 రూపాయలు చొప్పున 180000జరిమాన విధించారు.

# నేత్ర శస్త్ర చికిత్సలకు తరలింపు మరియు పాలోఅప్ చికిత్సలు



పార్వతీపురం, అక్టోబరు 25(నిజం చెపుతాం ప్రతినిధి) : పుష్పగిరి కంటి ఆసుపత్రిలో గత వారం శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి శుక్రవారం వారంతర చికిత్సలు కురుపాం సామజిక ఆరోగ్య కేంద్రంలో 15 మందికి నేత్ర తనిఖీలు నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి నిర్వహించారు. దృష్టి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. పరీక్షలు అనంతరం ఎంత జాగ్రత్తగా ఉండాలి, ఏమి ఆహారం తీసుకోవాలి తదితర జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కురుపాం మరియు గుమ్మలక్ష్మిపురం మండలం పరిధిలో వున్న సచివాలయంల పరిధిలో వున్న గ్రామాలలో గతంలో నిర్వహించిన నేత్ర పరీక్షలు లలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) వున్న వారిని 28 మందిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం ఈ రోజు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి పుష్ప గిరి కంటి ఆసుపత్రి విజయ నగరం కి తరలించి శనివారం శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు కు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత గా తీసుకొని మాకు దగ్గర వుండి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అందత్వ నివారణ సంస్థ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమం లో ఆరోగ్యమిత్ర రజని,సురేష్ మరియుఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఎస్ పాయింట్ ను తనిఖీ చేసిన పిఓ



పార్వతీపురం, అక్టోబర్ 25(నిజం చెపుతాం ప్రతినిధి) : పాటిపెంట మండల కేంద్రం లోని పౌర సరఫరాల మండల స్థాయి స్టాక్ పాయింట్ (ఎం.ఎల్.ఎస్) ను పార్వతీ పురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోశ్ శ్రీవాస్తవ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసారు. రిజిష్టరులో నమోదైన మేరకు స్టాక్ పాయింట్ లోని సరుకులను ఉన్నదీ, లేనిదీ పరిశీలించారు. సకాలంలో రేషన్ సరుకులు ప్రజలకు చేరాలని, అందుకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పిఓ ఆదేశించారు. అనంతరం అదే మండలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను పిఓ ఆకస్మిక తనిఖీ చేసారు. అక్కడి పరిసరాలను, తరగతి గదులను, వంటగదిని పరిశీలించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. పారిశుధ్యం లోపం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలో తమ ప్రతిభను కనబరిచేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ఇందుకు విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ పర్యటనలో పౌర సరఫరాల శాఖ, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం.



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 25:

ప్రపంచవ్యాప్తంగా శాంతి అభివృద్ధిలో ఐక్యరాజ్యసమితి పోషించిన కీలకపాత్రను తెలియజేస్తూ శుక్రవారం అనంతపురంలోని ఏపీ కేంద్ర విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్రం విభాగం ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఎస్‌ఏ. కోరి మాట్లాడుతూ యాజ్యసమితి చరిత్ర లక్ష్యాలు ప్రస్తుత స్థితి వివరించారు.

# గూడెం మండలంలో , వైసిపి పార్టీ నుండి జనసేన పార్టీ లోకి భారీ చేరికలు



జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు.గంగులయ్య ఆధ్వర్యంలో నిజం న్యూస్ గూడెం కొత్తవీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 25 అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం గూడెం మండలం పత్రిక ప్రకటన: వివరాల్లోకి వెళితే డా!! వంపూరు.గంగులయ్య ఆధ్వర్యంలో జనసేనపార్టీ లో చేరిన వైసీపీ నాయకులు...ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ గత వైసీపి ప్రభుత్వంలో నిధులు లేక పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేక పోయారని అధికారం ఉన్నప్పటికీ కక్ష సాధింపు చర్యలు చేపట్టారు అని అభివృద్ధి నోచుకోలేని ఎన్నో గ్రామాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు..., ఇప్పుడున్న జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌ!! శ్రీ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న నిజాయితీగల నాయకులని స్వచ్ఛమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్న నాయకులు పవన్ కళ్యాణ్ గారు అని ఆయన సిద్ధాంతాలకు ఆకర్షితులు అయ్యి జనసేన పార్టీలోకి చేరడం చాలా సంతోషాన్ని కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు... ప్రతినిధి శ్రీమతి బోనుకుల దివ్యలత, జనసేన పార్టీ పాడేరు ఐటీ ఇంచార్జ్ సాలేబు.అశోక్,సీనియర్ నాయకులు పాంగి.శివాజీ, జనసేన పార్టీ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్, మండల నాయకులు తరడ.రమేష్ నాయుడు, వసుపూరి. ప్రసాద్ డిస్ట్రిక్ట్ ఎక్సిక్యూటివ్ మెంబర్, పాంగి కృష్ణారావు సర్పంచ్ పెదవలస, కోరోజు త్రిమూర్తులు %ఖఎఎ% ఫిటెక్టర్ జొంజు. బాలరాజు వార్డు మెంబర్ పెదవలస, గుంట. త్రినాథ్ వార్డు మెంబర్ పిల్లగొంది, పెదవలస, కంశీల కోట వెంకట రమణ కన్వీనర్, దేశగిరి వెంకన్న పడాల్ రింతాడ, వంతాల. రాజుబాబు, గేమ్మెలి. దొరబాబు, వార్డు మెంబర్ పెదవలస, జనసేన నాయకులు,జనసైనికులు, జనసేన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ఏనుగు దాడి లో మృతి చెందిన కుటుంబానికి 10 లక్షల పరిహారం



ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, అక్టోబరు 25(నిజం చెపుతాం ప్రతినిధి) : ఏనుగుల దాడిలో మరణించిన చెందిన యాకోబ్ కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు .వృద్ధుడు మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన లేని లోటు తీర్చలేమని ఎమ్మెల్యే అన్నారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అటవీశాఖ అధికారులు తక్షణము స్పందించి కుటుంబానికి 10 లక్షల ఎక్స్ర్గేషియా మంజూరు చేశారని ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వం లో ఏ ఒక్కరు ఎటువంటి ఇబ్బంది పడకూడదన్న ఆశయంతో బాధలో ఉన్నవారికి ప్రభుత్వం చేయూత అందించి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అందుకు ఏనుగు దాడిలో మృతి చెందిన కుటుంబానికి మంజూరు చేసిన పది లక్షలు ప్రభుత్వ నిబద్ధతకు అర్థం పడుతుందని అన్నారు. గ్రామస్తులు అంతా సహకరించాలని ఎవరు ఏనుగులను ఫోటోలు, వీడియోలు తీయడం వంటి చేయవద్దని ఎమ్మెల్యే కోరారు. వన్యప్రాణుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి ని ప్రసూన, టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళా ఉద్యోగులు పనిచేసే ప్రతి కార్యాలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలి

-ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర ఛైర్పర్సన్ పారె లక్ష్మి,

ఏలూరు అక్టోబర్ 25( నిజం పత్రిక ప్రతినిధి):మహిళా ఉద్యోగులు పనిచేసే ప్రతి కార్యాలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర ఛైర్పర్సన్ పారె లక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు.ఏపీ జేఏసీ అమరావతి ఏలూరు డివిజన్,జంగారెడ్డి గూడెం డివిజన్ మహిళా విభాగం కమిటీల ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మహిళా ఉద్యోగులు పనిచేసే ప్రతి కార్యాలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. శుక్రవారం ఏలూరు జిల్లాలో పర్యటించిన ఈ సందర్భంగా రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యాలయంలో ఏపీ జెఎసి అమరావతి జిల్లా చైర్మన్ కె. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏపీ జెఎసి అమరావతి మహిళా విభాగం ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లక్ష్మి ఛైర్పర్సన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏలూరు డివిజన్,జంగారెడ్డి గూడెం డివిజన్ కమిటీల ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో మల్లేశ్వరి, రమాదేవి, ఎన్. రోజా, డి. లక్ష్మి, సత్యవేణి, ఆది లక్ష్మి, బి. ధన లక్ష్మి, పి.వి. రమాదేవి, పార్వతి, కె. హారిక, పి. సుజన ఎన్నికయ్యారు.

# పశుగణన కార్యక్రమం సకాలంలో పూర్తి చేయాలి

నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 25

21వ అఖిలభారత పశుగణన కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 21వ అఖిల భారత పశుగణనకు సంబంధించి గోడపత్రాలు,బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను కలెక్టర్ ఆవిష్కరించారు. భారతదేశమంతా 21వ అఖిలభారత పశుగణన, ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు ఉంటుందన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## బాలికలపై అత్యాచారాలు చేసే వారిని కఠినంగా శిక్షించాలి



తొర్రూరు అక్టోబర్ 25(నిజం న్యూస్) దేశ వ్యాప్తంగా ఎక్కడో ఒకచోట అభంశుభం ఎరుగని చిన్నారి బాలికలపై అత్యాచారాలు జరగడం నిత్యకృత్యం అయ్యాయని, వీటికి వెంటనే చరమగీతం పాడాలని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నవారు ఏ స్థాయిలో ఉన్నా, వారిని కఠినంగా శిక్షించాలని చిల్డ్రన్స్ రైట్స్, ప్రొటెక్షన్ ఫోరమ్ జిల్లా ఇంచార్జ్, సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య సమాజాన్ని పట్టి పీడిస్తూ, సమాజ పురోభివృద్ధికి గొడ్డలిపెట్టులా మారినందున ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని, బాధ్యతాయుతంగా ప్రవర్తించి, ఇలాంటి సంఘటనలు జరగకుండా అడ్డుకున్నప్పుడే ఈ సమస్య పరిష్కారం అవుతుందని సూచించారు. సమాజంలో జరుగుతున్న ఇలాంటి దుర్ఘటనల వల్ల ఆడపిల్లలకు జన్మనివ్వాలంటే ప్రతి తల్లి దండ్రులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే సమాజంలో స్త్రీల శాతం తగ్గి, పురుషుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో కొన్ని కులాలలోని వరుడికి వధువు దొరకనందున ఇరువురి ఇష్టంతో ఇతర కుల మతాల వధువును వివాహం చేసుకోవల్సిరావడం వలన పటిష్ఠమైన, సాంప్రదాయబద్ధమైన ప్రాచీన భారతీయ సంస్కృతి మూలాలకు భంగం కలిగి, మన గొప్ప సంస్కృతి నిర్వీర్యం అయ్యే అవకాశం ఏర్పడుతుందని, సమాజంలోని దాదాపు అన్ని సామాజిక వర్గాల్లో పెండ్లీడు యువతులు లేక చాలా మంది యువకులకు వివాహాలు కాకుండా ఉన్నారని, దీనివల్ల వారి వారి వంశాలు అంతరించిపోయే ప్రమాదంలో పడడం వలన చాలా కుటుంబాలు మనోవేదనకు గురి అవుతున్నాయని అన్నారు. ఆడ పిల్లల పుట్టుకకు ప్రతిబంధకంగా తయారైన ఈ సమస్య పరిష్కారానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

## తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఫైర్ స్టేషన్ వెంటనే మంజూరు చేయాలి

### - తొర్రూర్ బిజెపి అర్బన్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు అలిసేరి రవిబాబు



తొర్రూర్ అక్టోబర్ 25 (నిజం న్యూస్)దశాబ్దాలుగా తోరూర్ ఫైర్ స్టేషన్ మంజూరు కోసం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నప్పటికీ. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ఫైర్ స్టేషన్ మంజూరు చేయలేదు. ఎప్పుడైనా అగ్ని ప్రమాదం వస్తే ఆదుకునే ఫైర్ వెకిల్ దిక్కు లేకుండా ఉన్నది. మా తొర్రూర్ ప్రాంతంలో ఇటీవల. తోరూర్ ఎస్బిఐ తొర్రుర్ శాఖ లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి కంప్యూటర్ లు దగ్ధం అయినవి. ఇప్పుడు మళ్ళీ తొర్రూర్ పక్కనే ఉన్నటువంటి వెలికట్ట గ్రామంలో మరో అగ్నిప్రమాదం జరిగింది ఇంకా ఎన్ని అగ్ని ప్రమాదలు జరిగితే ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తారో పాలకులు పాలక పక్షాలు తోరూర్ ప్రాంత ప్రజలకు తెలిపావాల్సిందిగా డిమాండ్ చేస్తుంది భారతీయ జనతా పార్టీ తోరూర్ పట్టాణ శాఖ. చిరకాల స్వప్నం అయిన తొరూరుకు ఫైర్ స్టేషన్ మంజూరు చేయవలసిందిగా స్థానిక పాలకుర్తినియోజకవర్గ శాసనసభ్యులకు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అన్ని రంగాలలో అభివృద్ధి కుంటుపడింది

### - ఎమ్మెల్సీ, తక్కెళ్ళపల్లీ రవీందర్ రావు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24, (నిజం న్యూస్). మహబూబాబాద్ లో ని ఎమ్మెల్సీ రవీందర్రావు క్యాంపు ఆఫీసులో శుక్రవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తక్కెళ్ళపల్లి రవీందర్రావు ఎమ్మెల్సీ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగా లు అభివృద్ధి కుంటుబడింది. అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై పలు విమర్శలు చేశారు.పండిన పంటను అంత కొంటాము,క్వింట కు 500 బోనస్ ఇస్తమని నాడు చెప్పిన కాంగ్రెస్ నేడు సన్న వడ్లకు బోనస్ అనే మాట మార్చింది.రైతు భరోసా ఎగ్గొట్టి ,2 లక్షల రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన గొప్ప పార్టీ కాంగ్రెస్ పార్టీ.రేషన్ కార్డు పేరుతో అనేక డ్రామలడుతున్నారు.వరదల వల్ల నష్టపోయిన మహబూబాబాద్ జిల్లా ప్రజలకు ఇంత వరకు ఏమీ చేయలేని అసమర్థ ప్రభుత్వం.తెలంగాణ లో అన్ని రంగాల్లో అభివృద్ధి కుంటుపడుతున్నది.మూసి మాటలు,హైడ్రా చర్యలు,సియోల్ పర్యటనలు ఇలా ఎన్నో రకాలఅనాలోచిత నిర్ణయాల తో ప్రజలను భయ భ్రంథులకు గురి చేస్తుంది ఈ ప్రభుత్వం. గ్రామాల్లో అభివృద్ధి ,ఆరోగ్యం పడకేసింది.విద్య వ్యవస్థను గందర గోలంగా తయారు చేశారు.వచ్చిన వరద నిధులను వెనక్కి పంపిన అసమర్థ పాలకులు ఉన్న జిల్లా మన మహబూబాబాద్ జిల్లా. వినీతిఅదికారులను,గిరిజనులను పిక్కతేనే అధికారులను వదిలిపెట్టేది లేదు.ఇందిరమ్మ ఇండ్ల పథకం గతంలో కాంగ్రెస్ పాలనలో దోచుకతిన్నట్లు మళ్ళీ దోచుకతినడానీకా?. అనే తక్కెళ్ళపల్లి రవీందర్రావు ఎమ్మెల్సీ తీవ్రంగా విమర్శించారు.

## టీఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక





తంగళ్లపల్లి, అక్టోబర్, 25, (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్యుఎఫ్) తంగళ్ళపల్లి మండల నూతన కమిటీని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా శివరాత్రి సంతోష్, ప్రధాన కార్యదర్శి చింతకింది నాగరాజు, ఉపాధ్యక్షుడు కొక్కుల బాలరాజు, మహిళ ఉపాధ్యక్షులు కోడం ప్రశాంతి, కోశాధికారి పొకల కిరణ్, ఆడిట్ కమిటీ కన్వీనర్: చామంతుల ఆంజనేయులు,అకాడమిక్ కమిటీ కన్వీనర్ సుధీర్ కుమార్, ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా నూతన నియామకమైన అధ్యక్షులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి రమేశ్ కోశాధికారి పరకాల రవీందర్ పాల్గొన్నారు.

# రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించినందుకు మాజీ ఎమ్మెల్యేకు పాలాభిషేకం

రామగుండం అక్టోబర్ 25, (నిజం చెపుతాం) రాష్ట్రం లో రామగుండాన్ని అభివృద్ధి లో నెంబర్ వన్ గా..తీర్చిదిద్దేందుకు కృషి చేసింది,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. ప్రజల సేవే శ్వాసగా బతికినా మహ నేత కోరుకంటి. రామగుండాన్ని అభివృద్ధి పథంలో నడిపించింది మాజీ ఎమ్మెల్యే చందర్.రామగుండం నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన కొనసాగించిన నాయకుడు,మాజీ శాసనసభ్యులు,బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్.ప్రజల నాడీ తెలిసిన వ్యక్తి ఎవరంటే కోరుకంటి చందర్.గత ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం నుండి రామగుండం నియోజకవర్గానికి అధిక నిధులను తెచ్చి అభివృద్ధి చేశారు.రామగుండం నియోజకవర్గ ప్రజలు రిజిస్ట్రేషన్ ల కోసం పెద్దపల్లి జిల్లా కేంద్రం వెళ్లాల్సిన పరిస్థితి నెలకోన్న సందర్భంలో.. ప్రజల సమయం డబ్బు అదా చేయుంచాలని సంకల్పించి రామగుండం నియోజకవర్గానికి సబ్ రిజిస్టర్ కార్యాలయం మాంజూరు చేయుంచారు.భూ లావాదేవీలు జరిగేవి ఇక్కడ ఉన్న వినియోగదారులు సమస్యలను గుర్తించి రామగుండం నియోజకవర్గం లో సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కావాలని ,అపర భగీరథుని ప్రయత్నం చేసి సఫలం అయ్యాడు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి,సాధించడంలో తనదైన శైలిలో ముద్ర వేశారు.అందులో మెడికల్ కాలేజ్,లింగాపూర్ కు%శీ%దనపల్లి గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీ చేయడంలో,జిల్లా కోర్టు సాధించడంలో ఇండస్ట్రియల్ పార్క్, ఐటి హబ్,బసంత్ నగర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సాధించడంలో తనకు తానే సాటి.అందుకే ఈరోజు రామగుండం పట్టణంలో స్థానిక 20 వ డివిజన్లో సబి రిజిస్ట్రేషన్ ఆఫీస్ నిన్న అధికారికంగా ప్రారంభించినందున, ఈరోజు రామగుండం 20,వ డివిజన్ శివాజీ నగర్ లో ,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రివర్యులు కేటీ రామన్న,కొప్పుల ఈశ్వరన్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, చిత్రపటాలకు పాలాభిషేకం చేసి వారికి రామగుండం పట్టణ ప్రజల పక్షాన, బిఆర్ఎస్ పార్టీ పట్టణ పక్షాన తెలంగాణ ఉద్యమ వందనాలతో ధన్యవాదాలు తెలియడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్,ఆధ్వర్యంలో జరిగిన ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు ఉప్పరి లక్ష్మణ్,శివరాత్రి గంగాధర్,బాధవత్ సారయ్య నాయక్, అసాది వేణుగోపాల్ కలవెని మల్లేష్,షేక్ ఇంతియాజ్,పార్నంది జశ్వంత్,సిరిపురం అశోక్,అవునురి ప్రశాంత్,కొంకటి ప్రసాద్,పల్లపు రాజు,గండ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ లో వేలం పాట పాడకుండానే వెహికల్ అమ్ము తున్నారని బాధితుల అవేదన

**- బాధితులకు అండగా లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ నిలిచారు.**

**- వేలం పాట పాడే బండ్లకు రిబ్బన్ కట్టి పాడుతున్నామని చెప్పి అందరితో డిడి కట్టించారు.**

**- రిబ్బన్ కట్టని బండిని చెప్పకుండానే వేలం పాట పాడేసిన అధికారులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24,( నిజం న్యూస్)సీరోల్ మండలం,కొత్తూరు సి, గుజిలి తండాకు చెందిన జాటొత్ కల్యాణి గత నాలుగు నెలల క్రితం టీఎస్ 26 ఎఫ్ 9456 నంబర్ ప్లేట్ గల ద్విచక్ర వాహనం (స్కూటీ) ని కల్యాణి తండ్రి దగ్గరి నుండి గుడుంబా ప్యాకెట్ దొరికింది అని స్కూటీ తీసుకొచ్చారు.నిన్న 25/10/2024 నాడు వాహనాల వేలం పాట పాడగ, కల్యాణి బండి కల్యాణి దక్కించుకోవడం కోసం డిడి కట్టారు.రిబ్బన్ కట్టిన వాహనాలకే వేలం పాట పాడుతున్నామని అన్నారు... కానీ కళ్యాణి బండికి రిబ్బన్ కట్టలేదు.డిడి కట్టించుకున్న అధికారులు వేలం పాట పాడకుండానే ఆ స్కూటీని (కొత్తగావుంది)అమ్మేశారు.కల్యాణి బండి తాను దక్కించుకోవడం కోసం, ఎంతకైనా వేలం పాట పాడి దక్కించుకుంటానని ఉదయం నుండి రాత్రి సమయం దాకా వేచి వున్న వచ్చిన కల్యాణికి అన్యాయం జరిగింది.దీంట్లో పెద్ద కుంభకోణం జరుగుతుందని , తక్షణమే నిన్న వేలంపాట పాడిన బండ్లపై విచారణ జరిపించాలని ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి ఆదాయం రావాల్సిందే - కానీ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు.ఫైనాన్స్ వారితో అధికారులు కుమ్మకై లబ్ధిదారులకు మోసం చేశారు. అంటూ బాధితులు ఆందోళన.అగుబడిని దందా చేస్తున్న ఎక్సైజ్ శాఖ అంటున్న బాధితులు.నా బండి నాకు కావాలని జగ్య తండా చెందిన యువకుడు అధికారుల కాళ్లలో పడితే లాకప్ లో వేశారు.ఫైనాన్స్ దారులకు మర్యాద చేస్తూ (కొంతమంది విజయవాడ నుండి వచ్చారు) అసలైన వాహనదారులను గల్లపట్టి బెదిరించారు అంటూ అవేదన వ్యక్తం చేశారు బాధితులు.లంబాడి జిల్లాలో లంబాడీలను మోసం చేస్తున్నారని, లంబాడి హక్కుల పోరాట సంఘం భీమా నాయక్ అవేదన వ్యక్తం చేసారు - తక్షణమే ఇలాంటి అవినీతి అధికారులపై ఏసీబీ దాడులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ పి ఎస్, నేతలు మంగిలాల్, సోమ్లా నాయక్,సుమన్ నాయక్,తరుణ్ నాయక్,కృష్ణ నాయక్,బాధితులు వున్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### - తహసీల్దార్ కు వినతి పత్రం



ఇల్లంతకుంట అక్టోబర్25(నిజం చెపుతాం)ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయలు తక్షణమే విడుదల చేయాలని స్థానిక ఇల్లంతకుంట మండల తహసిల్దార్ పారుక్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు మెంబర్స్ మెంటు విడుదల చేయాలన్నారు. అదేవిధంగా స్కాలర్షిప్ లతో సంబంధం లేకుండా చదువు పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అనేకమార్లు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వంపై అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు అద్దె భవనంలో ఉంటూ సరేనా మౌలిక సదుపాయాలు లేక సతమతం అవుతున్నామన్నారు.విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపకుండా ఉంటే ప్రభుత్వ ఎమ్మెల్యే లను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటాం అని హెచ్చరించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజుల కమిటీ ఏర్పాటు చేసి ఫీజు తీసుకోవాలని అన్నారు విద్య హక్కుచట్టాన్ని ఉల్లంఘించిన ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పెండేల ఆదిత్య,పినకాషి నాగరాజు చిగుర్ల అనిల్, తుమ్మ అమన్, బట్టి హరికృష్ణ, దమ్మని సుమన్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

### - పాల్గొన్న మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది



వేములవాడ,అక్టోబర్ 25, (నిజం చెపుతాం)ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మట్టితో ఉన్న రోడ్డు వర్షాకాలంలో వర్షాల కారణంగా మొత్తం బురదమయం అవడంతో పనుల నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మరియు వాహనదారులకు మున్సిపల్ సిబ్బందికి ఇబ్బంది అవుతుందని గత రెండు నెలల క్రితం మున్సిపల్ సాధారణ సమావేశంలో ఇట్టి అంశాన్ని పెట్టి ఆమోదించుకొని ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని మున్సిపల్ కార్యాలయం ముందు నుండి మెయిన్ రోడ్డుకు ఆనుకొని సీసీ రోడ్డు పోయడం జరుగుతుందని ఇప్పటికే మా మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో విలీన గ్రామాల్లో మరియు అన్ని వార్డులలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు దాదాపు 70 శాతం వరకు పూర్తి చేయడం జరిగిందని ఇంకా మిగిలిపోయిన పనులకు అవసరమైన నిధుల కోసం స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి విన్నవించడం జరిగిందని వారు కూడా స్థానికులంగా స్పందించి ప్రభుత్వం నుండి నిధుల మంజూరు చేయడానికి కృషి చేస్తామని తెలియడం జరిగింది.వేములవాడ పట్టణాన్ని అన్ని వార్డులను విలిన గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని అవసరం ఉన్నచోట సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మిస్తామని వేములవాడ పట్టణ సమగ్ర అభివృధే ధ్యేయంగా మా మున్సిపల్ పాలకవర్గం పనిచేస్తుందని కాంట్రాక్టర్ నాణ్యతతో త్వరితగతిన రోడ్డు పనులను పూర్తి చేయాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ రెడ్డి ,వైస్ చైర్మన్ బింగి మహేష్ గారు,స్థానిక కౌన్సిలర్ అన్నారం ఉమా శ్రీనివాస్, కౌన్సిలర్లు,మరియు కోఆప్షన్ సభ్యులు, ఏ ఈ నరసింహస్వామి, టిపిఓ అన్సర్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1279 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదానం

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ,అక్టోబర్ 25 ,(నిజం చెపుతాం) దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1279 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదానకార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ వద్ద రాజన్న మరియూ భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా గొంగళ్ళ రవికుమార్ శ్రీదేవి దంపతులు, మఠం రాకేష్ ప్రణయ దంపతులు జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదాన కార్యక్రమంలో శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం. 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ చలో జగిత్యాల



ఇల్లంతకుంట అక్టోబర్ 25(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. లోముఖ్యఅతిథిగా యెలగందుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగల కు వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలు భర్తీస్తూ మాదిగ నిరుద్యోగులను ఉద్యోగ,విద్యా అవకాశాలలో నష్టపోయే విధంగా మాలలకు కొమ్ము కాస్తూ ఉద్యోగాల భర్తి చేయడానికి నిరసిస్తూ.ఈనెల27 జగిత్యాల కేంద్రంలో మాదిగల ధర్మయుద్ధ సన్నాహక సదస్సు కు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా ఈ సదస్సును మాదిగలు ,ఉప కులాలు విజయవంతం చేయాలి ఈ కార్యక్రమంలో సావనపెల్లి నాంపల్లి,ఈదుల మధు,కవం పెల్లి మండయ్య ,పందుల రవి.గడ్డం సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 21వ పశు గణన సర్వేను పకడ్బందిగా నిర్వహించాలి




### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వ పశు గణన సర్వేకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని రకాల పశువులను మొబాయిల్ యాప్ ద్వారా గణించాల్సి ఉంటుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటికి వచ్చే సిబ్బందికి పశువుల సమగ్ర సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఆవులు,గేదెలు,మేకలు, గొర్రెలు, కోళ్లు,కుక్కలు మొదలైన పశువుల లెక్కలు తేలాల్సి ఉంటుంది.అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి.పి.ఆర్. ఒ సీతారాం,తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదం తో మనస్తాపం చెంది సింగరేణి కార్మికుని ఆత్మ హత్య



రామగుండం అక్టోబర్ 25 ( నిజం చెపుతాం) కష్టపడి కొన్న భూమి లో వివాదం ఉండటం,అప్పుల బాధ తో నగరం లోని విఠల్ నగర్ కు చెందిన సింగరేనీ కార్మికుడు మాదంశెట్టి నర్సయ్య (58)విషం సేవించి బలవన్మరణానికి పాల్పడిన ఘటన గురువారం జరిగింది.వన్ టౌన్ ఎస్ ఐ టి.శ్రీనివాస్ కథనం ప్రకారం ..సింగరేణి ఒ సి పి 3 సంస్థ లో డంపర్ ఆపరేటర్ గా పనిచేస్తూ... విఠల నగర్ లో ని సింగరేణి క్వార్టర్ లో నివాసం ఉండే నర్సయ్య 7 సంవత్సరాల క్రితం కరీంనగర్ బై పాస్ లో భూమి కొనుగోలు చేశాడు.ఐతే ఆ భూమి కొనుగోలు సమయంలో అప్పు చేశాడు.ఇదే సమయం లో అట్టి భూమి పై వివాదం నెలకొంది,దీంతో కోర్ట్ ల చుట్టూ తిరుగుతున్నాడు.అప్పుల భారం,స్థలం వివాదం లో ఉండటం తో మనస్తాపానికి గురైన నర్సయ్య ఇంట్లో ఎవరు లేని సమయం లో బుదవారం ఇంట్లో విషం సేవించాడు.దీంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ.. గురువారం మృతి చెందాడు.మృతునికి భార్య శోభ ,ఇద్దరు కుమార్తెలు,కుమారుడు రాకేష్ ఉన్నారు.రాకేష్ పిర్యాదు మేరకు సీఐ ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు ఎస్ ఐ. టి.శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మనువాద , ఫాసిస్ట్ శక్తుల వల్ల ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్న ముప్పు

**- మాదన్నపేటలో అమరజీవి కామ్రేడ్ ఓంకార్ 16వ వర్ధంతి ..**

**- ఈనెల 27న నర్సంపేటలో భారీ ప్రజా ప్రదర్శన , ఓంకార్ వర్ధంతి సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో కదలాలి ....**

**- ఎంసిపిఐ (యు ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 25(నిజం న్యూస్ )మనువాద , ఫాసిస్టు శక్తుల వల్ల దేశ ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందని , కార్పొరేట్ , పెట్టుబడిదారీ శక్తులు కొనసాగిస్తున్న పాలనలో ,సమస్త హక్కులను ప్రజలు కోల్పోతున్నారని ఎంసీపిఐ ( యు ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు .అసెంబ్లీ టైగర్ , ఎం సి పి ఐ ( యు ) వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి 16వ వర్ధంతి పక్షోత్సవాల్లో భాగంగా నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో శుక్రవారం రోజున 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు .తొలుత ఓంకార్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశ వ్యవస్థను , కమ్యూనిస్టు ఉద్యమ స్థితిగతులను సమగ్రంగా అధ్యయనం చేసిన ఓంకార్ గారు , నూటికి 93% ఉన్న బహుజనులు రాజ్యాధికారంలోకి రావాలని ఏ బూర్జువా పార్టీ ప్రజలకు ప్రత్యామ్నాయం కాకూడదని , వర్గ వ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ ఉందని , ఆదివాసి గిరిజనులకు స్వయంపాలన కల్పించాలని తన జీవించి ఉన్నంతకాలం పోరాడినారు అన్నారు .ఆ మహనీయుని స్ఫూర్తి నేటికి అనుసరనియమన్నారు .ఈనెల 27న నర్సంపేట లో ఓంకార్ గారి వర్ధంతి సభ ఎం సిపిఐ ( యు ) కార్యాలయం ఆవరణలో నిర్వహించబడుతుందని , అంతకుముందు భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించబడుతుందని తెలిపారు .ఈ సభకు పార్టీ కార్యకర్తలు , సానుభూతిపరులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం , గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ ,కందికొండ సాంబయ్య ,ఆకుల రాజేందర్ , కేశెట్టి అనసూర్య , కొప్పుల సమ్మక్క , వక్కల రాజమౌళి , దానం రాజయ్య , మొ లుగూరి ఐలయ్య ,గుగ్రం రవి , కేశెట్టి సూరయ్య , అల్లం నరసయ్య , కేశెట్టి శ్రీనివాస్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకుడు ఆకుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం




బయ్యారం:అక్టోబర్. 25(నిజం చెపుతాం)శుక్రవారం బయ్యారం మండల శాఖ ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలను సందర్శించి 19 ఫారం పంపిణీ చేశారు. టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ కోరారు. బుధవారం బయ్యారం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ , గర్ల్స్ కేజీబీవీ జీకేపేట, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెంకటాపురం, ఉప్పలపాడు, బాలికల ఉన్నత పాఠశాల, రంగాపురం యుపిఎస్ తదితర పాఠశాలలో ఓటర్ నమోదు అవగాహన కల్పించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులు గుగులోత్ మోహన్ నాయక్ ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ ముఖ్య అతిధుగా హాజరై మాట్లాడుతూ రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు టి ఎస్ అధికారిక అభ్యర్థి,రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేయుచున్న పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించడం ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుకుందాము అన్నారు. గతంలో మెరుగైన పిఆర్సి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు పిఆర్టియు కృషి మూలంగానే సాధ్యమైందన్నారు. ప్రమోషన్లు బదిలీలు వేలాది సంఖ్యలో కల్పించిన ఘనత పి ఆర్ టి యు టి ఎస్ కే దక్కింది అన్నారు. మోడల్ స్కూల్,కేజీబీవీ లలో బదిలీలు జరిపించడంలో శ్రీపాల్ రెడ్డి కృషి ఎనలేనిదని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యల సాధన మరియు పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం పోరాట కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో అట్టి ఉద్యమ కార్యచరణకు ఉద్యోగ ఉపాధ్యాయలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు యద్దనపూడి గాయత్రి, మారుపాక రమేష్, పృధ్వి రాజు, సునీత, రామారావు, నరసింహారావు, మోత్కూరు వెంకటేశ్వర్లు, శీను, సుధాకర్ తదితర బాధ్యులు పాల్గొన్నారు..

# ఫీల్డ్ అసిస్టెంట్లు అధైర్య పడకండి

## కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**- పాలకుర్తి నియోజవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

తొర్రూరు అక్టోబర్ 25(నిజం న్యూస్)ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి పరిష్కరించే విధంగా చొరవ చూపాలని ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రభుత్వ పథకాన్ని నిరుపేద ప్రజలకు అందించే బాధ్యతగా ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ ముందుండి పనిచేయాలని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మీకు కచ్చితంగా న్యాయం చేస్తుందని ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క కి తెలియజేసి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో మా జీవితాలను నెట్టుకొని వస్తున్నామని,పి ఆర్ సి విధానానికి అనుగుణంగా జీతాలు లేకపోవడంతో మేము మా కుటుంబాలను ఆర్థిక భారంతో నెట్టుకొస్తున్నామని, అంతేకాకుండా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏ ఉద్యోగికి లేనివిధంగా ఫీల్డ్ అసిస్టెంట్ల మీద ఆచరణకు సాధ్యం కానీ టార్గెట్లు మోపుతూ పని దినాల విధానంతో 4779 సర్క్యులర్ తెచ్చి గత 19 ఏళ్లుగా మానసికంగా,శారీరకంగా ఇబ్బందులకు గురిచేసిన కూడా ఓర్చుకుంటూ పనిచేసిన మా ఉద్యోగాలను తొలగించే విధంగా ఉన్న సర్క్యులర్ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదు.అట్టి సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలుపుటకు ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ కలిసి ప్రభుత్వానికి నోటీసు ఇచ్చిన వెంటనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2020 మార్చి 13న అకారణంగా విధుల నుండి తొలగించి రెండు సంవత్సరాల ఐదు నెలలు విధుల నుంచి తొలగించి నాన్న ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని, అందువల్ల మా ఫీల్డ్ అసిస్టెంట్ మిత్రులు దాదాపు 128 మంది ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందని, గత ప్రభుత్వం మేము సమ్మె చేయడానికి ముందు పని చేసిన నాలుగు నెలల జీతాన్ని కూడా ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అట్టి పరిస్థితులలో తెలంగాణలోని ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లు అసెంబ్లీలో పలుమార్లు గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మా ఉద్యోగాలు మాకు ఇప్పించడం కూడా జరిగిందని వారు గుర్తు చేశారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు రెండవ పిఆర్సికి అనుగుణంగా జీతాలు పెంచాలని, అదేవిధంగా ఉద్యోగ భద్రత అంశాన్ని కూడా మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని వారు తెలిపారు.ఫీల్డ్ అసిస్టెంట్ల యొక్క ప్రధానమైన డిమాండ్లు.1,మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి కల్పించాలి.2,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 35000 చెల్లించాలి.3, అర్హత



గల ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పిస్తూ మండల పరిధిలో బదిలీలు కల్పించాలి.4, వీళ్ళ అసిస్టెంట్లకు ఉద్యోగ సమయంలో మరణించిన వారికి పది లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి. 5,గత ప్రభుత్వంలో పని చేసి కోల్పోయిన 31 నెలల జీతాలను వెంటనే తిరిగి ఇప్పించాలి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఫీల్డ్ అసిస్టెంట్లు గూడెల్లి యాకయ్య, బండి దేవేందర్, కందిక కుమారస్వామి, గట్టి గొర్ల సతీష్, ధర్మారపు కృష్ణంరాజు, సుధాకర్, సమ్మయ్య,ఠాగూర్, సిహెచ్ కవిత,జి రజిత, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఇమేజ్ మనం వేసుకునే యూనిఫామ్‌లో ప్రతిబింబించాలి

**- ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్.**

కురవి,నిజంచెపుతాం, అక్టోబర్, 25:కురవి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్.అందులో భాగంగా ముందుగా పోలీస్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు.కురవి పోలీస్ స్టేషన్ ఆహ్లాద్దకరంగా, ప్రశాంతం గా పచ్చని చెట్లతో నిండి ఉంటుందని ఎస్పీ అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్లో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరి%శీ%చేటట్లు చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను, సిబ్బంది యూనిఫామ్, నీట్ టర్న్ అవుట్, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడరు. పోలీసులు నిర్వహించే విధుల గురించి అడిగి తెలుసుకుని, సిబ్బంది సమస్యల గురించి అడిగి వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ నందు 5%ూ% ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, స్టాఫ్ కు



ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ సిబ్బంది రెస్ట్ రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం




24%ఇ%7 గస్తీ నిర్వహించాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. గంజాయి, గుట్కా గుడుంబా సరఫరా,గ్యాంబ్లింగ్ పై నిఘా ఉంచాలని అన్నారు. %జజుచీూ% అప్లికేషన్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, కమ్యూనిటీ పోలిసింగ్ మరియు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

# వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే

రామగుండం అక్టోబర్ 25, (నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనేరైతు ప్రభుత్వ%శీ%ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం.. పాలకుర్తి మండలం ఈ రోజు జయ్యారం మరియు పుట్నూర్ కేంద్రంలో సింగిల్ విండో వారి ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్నీ ప్రారంభించిన రామగుండం శాసన సభ్యులు,వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని ఆరుగాలం కష్టపడి తన రెక్కల కష్టంతో ఎందరో ఆకలి తీర్చే అన్నదాతకు అన్యాయం జరవద్దని అన్నారు.రైతును కష్టపెట్టిన ఎ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడలేదని గత పాలకుల చేతిలో రైతన్నలు చాలా నష్టపోయారని తెలిపారు.గతంలో మాదిరిగా రైతన్నలను ఇబ్బందులకు గురిచేస్తే ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.రైతులు పండించిన పంట విషయంలో ఎలాంటి కోతలు విదించకూడదని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఎమ్మెల్యే ఆదేశించారు.ఒకవేళ ధాన్యం కోతలు చేస్తున్నారని మా దృష్టికి వస్తే 24 గంటలకు గడవకముందే వారి బాధ్యతల నుండి తొలగించి,నూతనంగా ఇతరులను చేర్చడం జరుతుందని హెచ్చరించారు.ఈ విషయంలో ఎవరి మాటా వినబోమని స్పష్టం చేశారు.రైతులు తమకు ఎలాంటి ఇబ్బందులూ వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.అలాగే ఈ సీజన్ నుండే సన్న రకం పంటకు,500రూ బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు.రైతు తన ధాన్యం అమ్మకం జరిపిన వెంటనే రెండు లేదా మూడు రోజుల్లోనే తమ పంట డబ్బులను రైతు



ఖాతాలలోని జమ చేయడానికి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,పాలకుర్తి మండల తాజా మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరంలో అన్ని వీధి దీపాలు వెలిగేలా చర్యలు జిల్లా అదనపు కలెక్టర్



రామగుండం అక్టోబర్ 25 (నిజం చెపుతా%శీ%) రామగుండం నగరంలో అన్ని వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక అన్ సంస్థలు ),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి )జె . అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ నిధులు రూ 33.90 లక్షలు వెచ్చించి,కొత్తగా 20 వాట్ల 940 లైట్లు,45 వాట్ల 215 లైట్లు,70 వాట్ల 114 లైట్లు,90 వాట్ల 30 లైట్లు, కొనుగోలు చేసినట్లు తెలిపారు.మొత్తం 13,00 కొత్త వీధి దీపాలను మరో 15 నుండి 30 రోజుల్లోపు అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.నగరంలో కొత్తగా 1,219 కొత్త విద్యుత్ స్తంభాలు అవసరమని అంచనా వేయగా..677 స్తంభాలు ఇప్పటివరకు వేయడం జరిగిందని, తెలిపారు.మిగిలిన 542 స్తంభాలు రాబోయే నెల రోజుల్లోగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం 2, 6,20,26,29, 32,38,40, 47 డివిజన్ లలో కొత్త స్తంభాలు వేసి వీధి దీపాలు ఏర్పాటు చేసే ప్రక్రియ పూర్తవగా మిగిలిన డివిజన్ లలోనూ త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.రూ 20 లక్షలతో వీధి లైట్ల విడి భాగాలు కూడా తెప్పించి వెలగని వీధి దీపాలు గుర్తించి మరమ్మత్తు చేయిస్తున్నట్లు తెలిపారు.

# అభ్యర్థుల జాబితా ను చూపుతున్న కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్

**- ఈ నెల 28 న ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు**

**- పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా విడుదల**

తొర్రూర్ అక్టోబర్ 25 (నిజం న్యూస్)తొర్రూర డివిజన్ కేంద్రం లో ఉన్న వ్యాపార, వాణిజ్య వర్గాల సంస్థ ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఆసక్తి ఉన్న సభ్యులు నామినేషన్ లు సమర్పించినట్లు ఎన్నికల కన్వీనర్ పంజాల ఉపేందర్ తెలిపారు. వివరాలు వెల్లడిస్తూ అధ్యక్ష పదవి కి 6గురు నామినేషన్ల ను వేసారని వీరు దారం ప్రసాద్, మచ్చ సురేష్,చలువాది సత్యనారాయణ, బిజ్జాల అనిల్,,బిజ్జాల అశోక్,బిజ్జాల శ్రీనివాస్ లు, ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హీరాధర్, బిజ్జాల వెంకటరమణ, చకిలేలా శోభన్ బాబు, కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివాస్, వల్లపు మధు లు నామినేషన్ లు దాఖలు చేసారని ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వినర్ పంజాల ఉపేందర్ కమిటీ సభ్యులు రావు,గోపారపు .నాగేశ్వర్ రావు, రేవూరి నర్సయ్య,,తోట శ్రీనివాస్, సంకటాల సోమేశ్వర్, మన్నూర్ ఉమా వజనేపల్లి



అనిల్ కుమార్ లు తెలిపారు. 25వ తేదీ శుక్రవారం సాయంత్రం 4గం ల వరకు ఉపసంహరణ చేసుకోగా పోటీలో ఉన్న , బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటించారు.పోటీలో ఉన్న అభ్యర్థులుఅధ్యక్షులు గా బిజ్జాల అశోక్ మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శులుగా చకిలేలా శోభన్ బాబు తల్లాడ హీరాధర్,కోశాధికారులుగా చిదురాల శ్రీనివాస్, వల్లపు మధు లు బరిలో ఉన్నారని, ఈ నెల 28 సోమవారం రోజున ఉదయం 7 గం ల నుండి ఎన్నికలు మద్యాహ్నం 1 గం. వరకు ఎన్నికల నిర్వహించడం, 3గం. ల ఓట్ల లెక్కింపు, తదుపరి ఫలితాలప్రకటన చేస్తామని నిర్వహణ కమిటీ భాధ్యులు తెలిపారు.

# ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి,రామగుండం నగరపాలక సంస్థకు సహకరించవలెను జిల్లా అదనపు కలెక్టర్



రామగుండం అక్టోబర్ 25 ( నిజం చెపుతాను) ఆస్తి పన్ను చెల్లింపు దారులు బకాయలతో సహా,సకాలంలో పన్ను చెల్లించి రామగుండం నగర పాలక సంస్థకు సహకరించాలని, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కోరారు. కార్యాలయ పని వేళల్లో నగర పాలక సంస్థ కార్యాలయం లోని కౌంటర్ లో లేదా, ఇంటి ముందుకు వచ్చే బిల్ కలెక్టర్ కు చెల్లించి రశీదు పొందాలని సూచించారు.ప్రభుత్వ మీ సేవా కేంద్రం లో ద్వారా కూడా చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. 9000253342 ఫోన్ నెంబర్ కు వాట్సాప్ సందేశం పంపి ఇంటి పన్ను వివరాలు తెలుసుకునే సౌలభ్యం ఉపయోగించుకోవాలని కోరారు.ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడా లని కోరారు. సకాలంలో పన్ను చెల్లించని బకాయదారుల ఆస్తులను జప్తు చేయడంతో పాటు,చట్ట ప్రకారం వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# స్కూల్ జోన్లో అక్రమంగా భారీ వాహనాల రవాణా



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం) వనపర్తి పట్టణం గాంధీనగర్ జమ్మి చెట్టు నుండి కాశీం నగర్ వెళ్లే రోడ్డు, రాణ,గుణ ధ్వనులతో రోడ్లమీద శబ్దాలు,వాయు కాలుష్యం శబ్ద కాలుష్యం. పాఠశాలలో పిల్లలకు ఇబ్బంది కలుగజేస్తున్న వాహనాలు. చిన్నపిల్లల తల్లిదండ్రులు భయంభ్రాంతులకు గురవుతున్నారు వాహనాల వల్ల.పట్టించుకోని అధికారులు.

# సహాయ ఫౌండేషన్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్.నాగిరెడ్డి

## - సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు టంకరి శివ ప్రసాద్ యాదవ్




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)సహాయ ఫౌండేషన్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్. నాగిరెడ్డి ని నియమిస్తూ "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎన్. నాగిరెడ్డి మాట్లాడుతూ "సహాయ ఫౌండేషన్" ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నాలుగు రాష్ట్రాలలో ఎవరు రక్తం లేకుండా చనిపోకూడదన్న ఉద్దేశంతో ప్రారంభించి ఎన్నో వేల మందికి రక్త దానాలు,తెల్ల రక్త కణాల దానాలు,ప్లాస్మా దానాలు, ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి "ఫౌండేషన్" లో నన్ను సభ్యులుగా నియమించడం నాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

# ప్రణాళికాబద్ధంగా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వానాకాలం వరి కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.సన్న రకం,దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా పెట్టాలని ఎట్టి పరిస్థితుల్లో ఒకే కొనుగోలు కేంద్రంలో సన్న రకం, దొడ్డు రకం సేకరించడానికి వీలు లేదని ఆదేశించారు.ఆయా గ్రామ పరిధిలో ధాన్యం ఉత్పత్తిని బట్టి గ్రామంలో ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి,సన్న రకం ఎన్ని పెట్టాలి, దొడ్డు రకం ఎన్ని పెట్టాలి అనేది పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ,వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు.ఏ రైతు తన ధాన్యాన్ని ఎక్కడ ఏ కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్ళాలి అనేది వ్యవసాయ విస్తీర్ణాధికారి ద్వారా రైతుకు సమాచారం వెళ్ళాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని,గన్ని బ్యాగులు, టార్పాలిన్ ల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్,వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, పి.డి డి ఆర్డీఏ ఉమా దేవి, పౌర సరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్,డి.యం.సివిల్ సప్లై ఇర్ఫాన్, డి.పి.యం అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ లో ఉన్న కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి



## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)ప్రస్తుతం మార్కెట్ లో ఉపాధి పరంగా డిమాండ్ ఉన్న కోర్సులను టాటా కన్సల్టెన్సీ సహకారంతో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టింది.కోర్సు పూర్తికాగానే టాటా కన్సల్టెన్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు.శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఐ.టీ.ఐలో అడ్మిషన్స్ పై అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ (ఐ.టీ.ఐ) లో అత్యాధునిక కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం ఉందని, పదో తరగతి పూర్తి అయిన వారు ప్రవేశాలు పొంది సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా 62 సీట్లు ఖాళీ ఉన్నాయని ఆసక్తి గలవారు కళాశాలకు వెళ్లి లేదా ప్రిన్సిపాల్ రమేష్ బాబు (9490202037)ను సంప్రదించి అడ్మిషన్స్ పొందవచ్చని తెలిపారు. ఈ అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ లో కోర్సు పూర్తి చేసిన వారికి టాటా సహా, అనేక పేరు పొందిన తయారీ సంస్థల్లో మంచి వేతనంతో ఉద్యోగం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ (ఐ.టీ.ఐ) కళాశాలలో ప్రస్తుతం 6 అత్యాధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయి.అడ్వాన్స్డ్ సీ.ఎన్.సీ మెషిన్ టెక్నీషియన్ – 2 ఏళ్ళు వ్యవధి మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ – 2 ఏళ్ళు,బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫిడ్ (మెకానికల్ ) – 2 ఏళ్ళు ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మానుఫాక్చరింగ్ – ఏడాది.ఆర్టిసన్ యూసింగ్ అడ్వాన్స్డ్ టూల్స్ – ఏడాదిమానుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ఏడాది.సమావేశంలో డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, విద్యాశాఖ అధికారులు, ఐ.టీ.ఐ సిబ్బంది ఎండీ హాక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయాలి

## - గొంగళ్ల రంజిత్ కుమార్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులు భారీ ఎత్తున కలెక్టర్ గారి కార్యాలయం చేరుకొని కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.భారీ ఎత్తున రైతులు కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ గారు బయటకు వచ్చి తమ విన్నపాన్ని వినాలని నిరసన వ్యక్తం చేశారు.తదనంతరం కలెక్టర్ బయటకొచ్చి వినతి పత్రం స్వీకరించి త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ కానీ ప్రతి కుటుంబానికి రుణమాఫీయేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పది నెలలుగావస్తున్న ఇప్పటికి రెండు లక్షల లోపు రుణమాఫీ కాలేదని అలాగే పెట్టుబడి సాయంగా రైతులకు ఇస్తామన్న రైతు భరోసా కు దిక్కు లేదని విమర్శించారు.ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ పుస్తకము,భూమి పాస్ పుస్తకంలో పేర్లలో చిన్న చిన్న తప్పులు ఉన్నాయన్నా సాకుతో కూడా రుణమాఫీ చేయడం లేదని వెంటనే ఈ సమస్యపై కలెక్టర్ బ్యాంకార్ లతో సమావేశం ఏర్పాటు చేసి రుణమాఫీ అయ్యేటట్లు చేయాలని అన్నారు. ఒక వైపేమో ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేశామని గొప్పగా చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతులకు రుణమాఫీ కాని వారు ఎందరో ఉన్నారని కలెక్టర్ గారి దగ్గరకు వచ్చినటువంటి రైతులను చూస్తే అర్థమవుతుందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం రైతులకు వెంటనే రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకపోతే జోగులాంబ గద్వాల జిల్లా నుంచి భారీ ఎత్తున రైతులు అసెంబ్లీకి చేరుకొని నిరసన వ్యక్తం చేస్తామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా అనేక వంకలు చెప్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ అవతారం వచ్చిందని, ప్రశ్నించే వారిని అణగదుకుతూ విద్యార్థుల పైన లాఠీచార్జి చేస్తూ అమానుష చర్యలకు దిగుతుందే తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు లవన్న విష్ణు,తిమ్మప్ప ప్రేమ్ రాజ్ బలరాం నాయుడు, శ్రీనివాస్ యాదవ్,రంగస్వామి విజయ్, రాముడు లక్ష్మన్న సర్వేశ్ పరీక్ష



గజేంద్ర అమరేష్ హనుమేష్ తదితరులతోపాటు రుణమాఫీ గాని రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు మహాకవి దాశరథి

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)ఆయన జీవితం భావితరాలకు ఆదర్శప్రాయం.తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు మహాకవి దాశరథి అని తెలంగాణ ప్రాంతంలోను ఎంతో మంది కవులను స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు మహాకవి దాశరథి అని చెప్పారు దాశరథి లాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు నేటి తరానికి కాకుండా భావితరాలకు ఆదర్శప్రాయుడని ఆయన జీవితం దేశానికే ఆదర్శ ప్రాయమన్నారు.తెలంగాణ జాతిని జాగృతం చేసిన ప్రజాకవి దాశరథిని ఆయన కొనియాడారు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కవులు, కళాకారులు విద్యార్థులు, పాదదర్శకంగా మరింత సేవలందించాలని ఎస్పీ అన్నారు.శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా దాశరథి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై దాశరథి శతజయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సాహిత్య త్రైమాసిక పత్రిక "పునాస" సంచికను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమ మరియు కవులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. జాతీయ స్వతంత్ర పోరాట సమయంలో నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని నిరసిస్తూ ప్రజలను తమ రచనల ద్వారా చైతన్యపరిచి తెలంగాణ ప్రాంతా విముక్తికి ఊపిరి పోసిన మహనీయుడని అన్నారు ఆ సందర్భంలో పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. పండిత కుటుంబంలో పుట్టిన దాశరథి సంస్కృతాంధ్ర,ఆంగ్లం ఉర్దూ భాషల్లో మంచి ప్రావీణ్యాన్ని కలిగి అద్భుతమైన రచనలు చేశారని చెప్పారు.అగ్నిధార,రుద్రవీణ, తిమిరంతో సమరం మహెూంద్రయం అమృతాభిషేకం ఆయనను మహా కవిగా నిలబెట్టాయి. పద్యం,వచనం,గేయం,నాటకం, కథ అనువాదం,



మున్నగు ప్రక్రియలలో ఆయన తమ రచన వ్యాసంగాన్ని కొనసాగించారు. రాష్ట్ర కేంద్ర సాహిత్య అవార్డులతో పాటు "కళాప్రపూర్ణ" గౌరవ డాక్టరేట్ పురస్కారాలు అందుకున్నారు. వందలాది సినిమా పాటలకు ప్రాణం పోసిన దాశరథి "ఆచల్లని సముద్ర గర్భం" అనే ప్రబోధాత్మకగీతం ఎంతోమందిని ఆలోచింపజేసి ధ్రువతారల నిలిచిందని ఎస్పీ అన్నారు. దాశరథి జీవితం సాహిత్యం గురించి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి దాశరథి కృష్ణమాచార్య సాహిత్యంలోని కొన్ని కవితలను వినిపించి అలరించారు.గోదారి గట్టుంది గట్టుమీద పిట్టుంది పిట్ట మనసులో ఏముంది అని మంచి మనసులు రాసిన పాటను విద్యార్థులకు పూలరంగు పూలరంగు దాని గురించి నీవు రావు నిదుర రాదు నాచిపోయే ఈ రేయి అంటూ దాశరథి కృష్ణమాచార్యులు చేసిన సాహిత్య సేవను కొనియాడారు. ఎన్ సి సి –విద్యార్థులను గురించి ఉద్దేశిస్తూ స్వాగతం పలికిన విధానానికి వారిని అభినందించారు.చెడు అలవాట్లకి బానిసలు కాకుండా మద్యపానము ధూమపానం లాంటి అలవాట్లు చేసుకోకుండా చక్కగా కళాశాలకు వస్తూ చక్కగా చదువుకోవాలని వారు సూచించారు.వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు కార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి.బడేసాబ్ మరియు సాహిత్య వేత్తలు డా.నాళేశ్వరం శంకరం, డా.పెబ్బేటి మల్లికార్జున్, గంటా మనోహర్‌రెడ్డి,అర్ధ చంద్రప్రకాశ్‌రెడ్డి, శ్రీమతి పాలడుగు సరోజినీదేవి,డా.రాధా కుసుమ, కళాశాల తెలుగు అధ్యాపకులు ఎజ్జు.మల్లయ్య,యం.రంజిత్‌కుమార్ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విప్పల సింగారం పంచాయితీలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ అక్టోబర్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విప్పలసింగారం గ్రామపంచాయితీ లో విద్య వైద్యం ఇరిగేషన్ ఫారెస్ట్ ఎలక్ట్రికల్ అగ్రికల్చర్ రెవిన్యూ ఇలా అన్ని శాఖల అధికారులతో ప్రజల సమస్యల గురించి గ్రామస్తుల సమక్షంలో అని శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం జరిపి గ్రామస్తుల సమస్యలు తెలుసుకుని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు అనంతరం గ్రామస్తులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందజేశారు తక్షణమే నెరవేరుస్తామని హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ప్రభుత్వఅధికారులు, మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

## - రావుల చంద్రశేఖర్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 25 నిజం (చెపుతాం)దురదృష్ట శాత్తా మరణించిన 44 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల చొప్పున ప్రమాద బీమా శాంక్షన్ లెటర్స్‌ను, నేడు తెలంగాణ భవన్‌లో ఇన్స్యూరెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్యూరెన్స్ ఇంచార్జి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ సోమా భారత్ కుమార్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి. మాజీ కార్పొరేషన్ చైర్మన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగించాలి

## - బొల్లోజు రామాచారి కి ఘన నివాళి.

## - తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూన%శీ%నేనీ సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ అక్టోబర్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుమండలం అమరుల పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు అన్నారు.శుక్రవారం నాడు మణుగూరు మండలం రామంజీవరం గ్రామంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి అయోధ్య సోదరుడు బొల్లోజు రామాచారి సంతాప సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోరాటాలకు పురిటి గడ్డైన ఉమ్మడి నల్గొండ జిల్లా తుంగతుర్తి మండలం నుండి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఆనాడు పార్టీ కుటుంబం అయినటువంటి వీరు 1960 సంవత్సరంలో మణుగూరుకు వచ్చి ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై బి అయోధ్యకి అండగా చేదోడువాదరిగా ఉన్నారు.అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారాని ,వారి పోరాటం స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. బొల్లోజురామాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య,సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నెల్లూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పట్టం నారాయణ ,వాసిరెడ్డి చలపతిరావు,, దొబ్బల వెంకటప్పయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీవాణి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు, కుర్రి నాగేశ్వరరావు,, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నా లక్ష్మీకుమారి సారెడ్డి పుల్లారెడ్డి నరాటి ప్రసాద్, దుర్గ్యాల సుధాకర్ ఎడారి రమేష్, కామిశెట్టి రామారావు, ఆర్ లక్ష్మీనారాయణ గద్దం వెంకటేశ్వర్లు బాడిస సతీష్, ఎస్ కే సర్వర్ మంగి వీరయ్య, కుటుంబరావు, వేల్పుల మల్లికార్జున్ పేరాల శీను మువ్వ వెంకటేశ్వరరావు వంగర సతీష్ మనోరచారి పత్తిపాటి నాగేశ్వరరావు మూలగని సమ్మక్క నిర్మల ప్రమీల సుజాత సిపిఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిని వెంకటేశ్వరరావు, ఎస్వీ నాయుడు తోట రమేష్ కొత్తపల్లి సీతారాములు మరియు వివిధ పార్టీలకు చెందిన నాయకులు అనేక మంది నాయకులు, ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

# ధాన్యం తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి



బోనకల్: అక్టోబర్ 25 నిజం చెపుతా%శీ% బోనకల్ మండల పరిధిలో చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీ లో మార్కెటింగ్ చెక్ పోస్ట్ అంతర్రాష్ట్ర ధాన్యం తనిఖీ కేంద్రాన్ని శుక్రవారం తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రమాదేవి, బోనకల్ ఎస్సై మధుబాబు, సివిల్ సప్లై డీ టీ రామచంద్రరావు, ఆర్ ఐ లక్ష్మణ్ లు ప్రారంభించారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు రాకుండా కట్టడి చేయడ%శీ% కోసమే, లక్ష్యంగా చేసుకొని చెక్ పోస్ట్ ల ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో, ఏఈఓ త్రివేణి, పంచాయతీ సెక్రెటరీ శివశంకర్, చొప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు, గ్రామస్తులు, గ్రామపెద్దలు , తదితరులు,పాల్గొన్నారు

## జిల్లా సెలక్షన్ కమిటీ (డి ఎస్ సి) ఉద్యోగం పొందిన అభ్యర్థినిని అభినందనలు తెలిపిన రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ అక్టోబర్ 25 ( నిజం చెపుతాం ) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ రాజీవ్గాంధీ నగర్ నివాసి జిల్లా సెలక్షన్ కమిటీ (డి ఎస్ సి) ఉద్యోగం పొందిన భువనేశ్వరి నివాసానికి వెళ్లి ఆమెకు శాలువా మరియు పుష్పగుచ్చాన్ని అందించి ఆమె సాధించిన విజయాన్ని ప్రశంసించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి మాట్లాడుతూ భువనేశ్వరి కృషి అంకిత భావానికి ఈ ఘనత నిదర్శనమన్నారు భవిష్యత్ ప్రయత్నాలలో ఆమెకు శుభాకాంక్షలు తెలిపిన రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి భువనేశ్వరి కార్పొరేటర్ సీఎన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సమాజానికి చిత్తశుద్ధితో సేవ చేస్తానని హామీ ఇచ్చారు.

## తన అధికారిక విధుల్లో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పర్యటించిన రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ అక్టోబర్ 25 ( నిజం చెపుతాం ) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ సంజయ్ నగర్లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెయింటింగ్ పనులను మౌలిక వసతులను పరిశీలించారు రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు కొత్త సౌకర్యాలు కొత్తగా ఏర్పాటు చేసిన పెయింటింగ్ పనులు మౌలిక వసతులను పరిశీలించారు అంగన్వాడీ టీచర్ల బాధ్యత చిన్న పిల్లలకు ప్రథమ గురువుగా అంగన్వాడీ టీచర్లదే కీలక పాత్ర అని కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి ఉద్ఘాటించారు ఈ కార్యక్రమంలో అంగనవాడి సూపర్వైజర్ భవాని సయ్యద్ ఖాదర్ షేక్ అక్రమ్ యునైటెడ్ వే బెంగళూరు (ఎన్జీవో) ప్రతినిధి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## శనివారం ఎన్టిఆర్ భవన్లో టిడిప టిజి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



జూబ్లీహిల్స్ అక్టోబర్ 25 నిజం చెపుతాం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 26వ తేదిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు ఇందులో భాగంగా శనివారం (26.10.2024)న తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయం ఎన్టిఆర్ భవన్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్నారు గురువారం ఎన్టిఆర్ భవన్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024-2026 పై తెలంగాణ తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు సన్నాహక సమావేశం కూడా జరిపారు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి ఈ సమావేశంలో నాయకుల నుంచి సూచనలను సలహాలను కూడా తీసుకున్నారు పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు అలాగే అన్ని కమిటీల ఏర్పాటుపై కూడా ఈ సమావేశంలో చర్చించారు తెలుగుదేశం పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లడానికి సంస్థా గతంగా పార్టీ బలోపేతం కావడానికి ఈ కార్యక్రమాన్ని మంచి అవకాశంగా తీసుకోవాలని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ నిర్ణయించింది శనివారం తేది: 26-10-2024 రోజున రాష్ట్ర పార్టీ కార్యాలయం ఎన్టిఆర్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ప్రారంభించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని రాష్ట్ర పార్టీ పిలుపు ఇచ్చింది-తెలుగుదేశం ప్రకాశ్ రెడ్డి.

## డిప్యూటీ జోనల్ కమిషనర్ ముకుందరెడ్డికి వినతి పత్రం అందజేసిన మారబోయిన రవి యాదవ్






శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 ( నిజం చెపుతాం ) : - ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీ రైల్ ఓవర్ బ్రిడ్జ్ ఆర్ యు బి , లింగంపల్లి రైల్వే బ్రిడ్జి సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మారబోయిన రవి యాదవ్ వినతి పత్రం డిప్యూటీ జోనల్ కమిషనర్ ముకుంద్ రెడ్డికి అందజేయడం జరిగింది వారు దానికి సానుకూలంగా స్పందించి ఆ వెంటనే ఈ.దుర్గాప్రసాద్ ని త్వరగా సమస్యలు పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు , బుయ్య మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్ , రవికుమార్ , ప్రభాకర్ గౌడ్ , పట్లోళ్ల నరసింహారెడ్డి , చారి , రాజు గౌడ్ , గడ్డం శీను , ప్రసాద్ , శ్రీశైలం యాదవ్, సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 16లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలి

### - ఆర్ కృష్ణయ్య డిమాండ్...
### - వేలాదిమంది విద్యార్థులతో తెలుగు సంక్షేమ భవన్ ముట్టడి....



గండిపేట్, అక్టోబర్ 25 (నిజం చెపుతాం): 16 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని బీసీ సంక్షేమ జాతీయ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ బి.సి విధార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆద్వర్యంలో శుక్రవారం తెలుగు సంక్షేమ భవనాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరల ప్రకారం 16లక్షల మంది కాలేజీ విద్యార్థుల స్కాలర్ షిప్ లను 5500 నుండి 20వేలకు పెంచాలని, కాలేజీ విద్యార్థుల 4వేల కోట్ల ఫీజు బకాయ్యిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు 4వేల కోట్లు తక్షణమే చెల్లించాలని కోరారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత కోర్సులలో సీట్లు వచ్చిన చదవలేక పోతున్నారు. అలాగే ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. విదేశీ విద్యకు పోలేక పోతున్నారు. ఫీజులు కట్టే సోమత లేని వారు. ఈ స్కీం యున్నదని చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం మొదటి ప్రాదన్యత ఇచ్చి బడ్జెటు విడుదల చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెండు దశలలో బడ్జెట్ విడుదల చేయాలని కృష్ణయ్య సూచించారు. కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు సంవత్సరానికి 5500 రూపాయలు చెల్లిస్తే అవి ఎక్కడ సరిపోతాయని కృష్ణయ్య ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో సంవత్సరానికి 20వేల రూపాయలు, కర్ణాటక రాష్ట్రంలో 15వేల రూపాయలు స్కాలర్షిప్లు ఇస్తే కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు పెద్దపీట వేస్తే ఇక్కడ మన రాష్ట్రంలో అనేక వాగ్దానాలు చేసి అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ 5500 ఇస్తే ఎక్కడ సరిపోతాయి. అందుకే డిగ్రీలు చదువుకుంటున్న విద్యార్థులకు 5500 నుండి 20 వేలకు పెంచాలని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగుల జీతాలు రెండు సార్లు పెంచారు. శాసనసభ్యులు, మంత్రుల జీతాలు మూడురెట్లు పెంచారు. వృద్ధాప్య ఫెన్షన్లను ఐదు రెట్లు పెంచారు. కాని ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు లేదన్నారు. ప్రస్తుతం ఇస్తున్న స్కాలర్ షిప్ లు 12 సంవత్సరాల క్రితం నిర్ణయించారు. అప్పటి పెంపుదల కూడా శాస్త్రీయంగా లేదు. యూనివర్సిటీ విద్యార్థులు మెస్ బిల్లు రూ? 2800/- లు వస్తుంటే స్కాలర్షిప్లు రూ? 1500 లు మంజూరు చేస్తున్నారు. పైగా ఈ మధ్యకాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పెరిగిన ధరల ప్రకారం స్కాలర్ షిప్ లు పెంచవలసిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. వాటికి స్వంత భవనాలు నిర్మించాలన్నారు. వేముల రామకృష్ణ, నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, సతీష్, పవన్, ప్రభాకర్, భాస్కర్, రఘుపతి, రామ్ దేవ్, నిఖిల్, రవి కుమార్ యాదవ్, బాలయ్య మరియు బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్గ,సామాజిక జమిలి పోరాటాలతోనే వ్యవస్థ నిర్మూలన సాధ్యం

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 ( నిజం చెపుతాం ) : - యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి. ప్రస్తుత పరిస్థితులలో వ్యవస్థ నిర్మూలన వర్గ,సామాజిక జమిలి పోరాటాల తోనే సాధ్యం అని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి అన్నారు. ఈ రోజు మియాపూర్ యం ఏ నగర్ లో జరిగిన యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ. దేశంలో బిజెపి,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రస్తుత పరిస్థితులు కార్పొరేట్ పెట్టుబడిదారుల ఆర్థిక అనుకుల విధానాలతో పాటు కుల,మత తత్వాలు మరింత బలపడే విధంగా ఉన్నాయని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి తన మతతత్వ విధానాలతో పాటు కార్పొరేట్ అనుకూల విధానాలు బలపరుస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగానే కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు కొమ్ముకాస్తూ పాలిస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గ సంక్షేమాన్ని రైతుల సంక్షేమాన్ని వ్యవసాయ విధాన అభివృద్ధి కోసం మాటలకే పరిమితమై పనిచేస్తున్నాయని అన్నారు. పేద సామాన్య ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా ఉచిత పథకాల తో మోసగిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాల వలన ప్రస్తుతం ఉన్న సమాజం ప్రజలకు అనుకూలంగా లేవని కార్పొరేట్ అనుకూల విధానాలు బలపడుతూనే ప్రజల మధ్య కుల మత బేధాలు ఎంత బలపడుతున్నాయని అన్నారు వీటికి వ్యతిరేకంగా వర్గ పోరాటాలు అలాగే సామాజిక పోరాటాలు జమిలిగా జరిగి ప్రస్తుతం ఉన్న వ్యవస్థ మార్పు కోసం పోరాటాలు నిర్వహించాలని అదే కర్తవ్యం గా పనిచేస్తుందని అన్నారు. నిర్వహించే వర్గ సామాజిక పోరాటాలు అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులై జయప్రదం చేయాలని నిచ్చారు. కర్ర దానయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు,కమిటీ సభ్యులు కుంభం సుకన్య, వి.తుకారాం,ఇస్లావత్ దశరథ్ నాయక్ అంగడి పుష్ప తాండ్ర కళావతి బి విమల ఎం యాదగిరి,ఎంవై కుమార్ డి మధుసూదన్, బి కె నారాయణ,ఎండి నజీర్, కన్నా శ్రీనివాస్, పి.శ్యాంసుందర్,యార్లగడ్డ రాంబాబు.ఇస్లావత్ దశరథ్ నాయక్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు.




# పైన పటారం - లోన లోటారం ఇది ప్రస్తుత ప్రభుత్వ పనితీరు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 ( నిజం చెపుతాం ) : - లింగంపల్లి రైల్వే బ్రిడ్జి కింద నీరు ఆగుతుందని , పక్కకు మళ్లించేనట్టే మళ్లించి అదే నాలా లోకే పంపుతున్న తీరు సమస్యను పక్క దోవ పట్టించి చేతులు దులుపుకునే వైనం. శాశ్వత పరిష్కారం దొరికితేనే పనులు మొదలు పెట్టండి, ప్రజాధనం వృథా చేయవద్దు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. గత కొన్నేళ్లుగా లింగంపల్లి రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికే నీరు ఆగటం రాకపోకలకు అంతరాయం కలగటం జరుగుతుంది, ఎన్నో సార్లు కంప్లైంట్స్ ఇచ్చి, సందర్శనల అనంతరం నిధులు మంజూరు చేసి గత 2,3 రోజుల నుండి పనులు ప్రారంభించారు, ఎలా మళ్లించబోతున్నారోనని స్థానిక కాలనీల నాయకులు,ప్రజలు తెలుసుకోగా వారికి షాక్ అయ్యి సమాధానం దొరికింది, స్థానిక కాలనీల వాసులు, నాయకులు రవికుమార్ యాదవ్కి సమస్య వివరించగా ఈరోజు లింగంపల్లి రైల్వే బ్రిడ్జి నాలా పనులను లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, స్థానిక కాలనీల వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలిగాని ఇక్కడ నీళ్లు నిలవకుండా వేరే దగ్గర సమస్య సృష్టిస్తాం అంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు, ఉన్న నాలా విస్తరణ చేయకుండా డ్రెయిన్ మళ్లింపు పనులు ఎలా చేపడతారని , సరైన ప్రణాళిక తో పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు, ఈ విషయాన్ని పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కూడా చర్చించి జోనల్ కమిషనర్ని కలిసి స్థానిక కాలనీవాసుల నిర్ణయాలను పరిగణలోకి తీసుకొని పనులు చేపట్టేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్, కృష్ణా రెడ్డి, సుదర్శన్ రావు, వెంకటేశ్వరరావు, సోమయ్య యాదవ్, శ్రీను, నరసింహ యాదవ్, కిషోర్ , కృష్ణ, విజయ్, మరియు స్థానిక కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## షాద్ నగర్ లో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు ఘన స్వాగతం పలికి సన్మానించిన వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ నిజం చెపుతాం అక్టోబర్ 25 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అభివృద్ధి సంక్షేమ విషయంలో షాద్ నగర్ శాసనసభ్యులు, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు పట్టుదల ఎక్కువ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీర్తించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ జాతీయ రహదారిపై మంత్రి శ్రీధర్ బాబును స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మహబూబ్ నగర్ పర్యటనకు మంత్రి శ్రీధర్ బాబు వెళ్తున్న సందర్భంగా బైపాస్ ఎమ్మి హోటల్ ఎదుట కొద్దిసేపు నిలబడి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో మాట్లాడారు. తదనంతరం మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా నియమించి రాష్ట్ర అభివృద్ధి విషయంలో అవకాశం కల్పించడం గొప్ప విషయం అని తెలిపారు. పరిశ్రమలకు సంబంధించి ఇంకా ఇతర అనేక విషయాలపై చర్చించడం కోసం కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని ప్రభుత్వ రంగ సంస్థల్లో పారిశ్రామిక అభ

## ప్రణాళిక బద్దంగా అభివృద్ధి పనులు చేపడుతాం....



శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గౌలిదొడ్డి లో రూ.49.55 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గౌలిదొడ్డి లో రూ.49.55 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు భిక్షపతి, ప్రసాద్, సునీల్, ప్రసాద్,శ్రీను, రాజు,గోవింద, యాదయ్య ,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ

### - టిపిసిసి ప్రధాన కార్యదర్శి సూదిని రామిరెడ్డి..



మాడ్గుల అక్టోబర్ 25 (నిజం చెపుతాం ): మండల కేంద్రంలోని గత రెండు రోజుల క్రితం పులిజాల మైసమ్మ, గురువారం మున్నూరు శారద, శుక్రవారం కళ్ళు రామచంద్రారెడ్డి మృతి చెందారు.విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి సూదిని రామిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.అదేవిధంగా గత రెండు రోజుల క్రితం మృతి చెందిన పూజాల మైసమ్మ కుటుంబానికి తాజా మాజీ ఎంపీటీసీ,రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి కొత్త పాండు గౌడ్ 2000 రూపాయల ఆర్థిక సహాయం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సూదిని కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ దేవయ్య గౌడ్,డాక్టర్ అన్నేపాక విజయ్,జింకల భాస్కర్,రేషన్ డీలర్ పెద్దయ్య, పులి కంటి లక్ష్మయ్య (టీచర్), అన్నేపాక కిరణ్, మసన విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా సాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

షాద్ నగర్ నిజం చెపుతాం అక్టోబర్ 25 బిజెపి సభ్యత్వ నమోదు అభియాన్, ఫరూఖ్ నగర్ మండలంలో బిజెపి సభ్యత్వ ప్రముఖ్ ఇస్నాతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లింగారెడ్డి గూడ, నాగులపల్లి, రాస్మల్లగూడ, ఎలికట్ట, రంగంపల్లి, మొగిలిగిద్ద, ఎల్లంపల్లి, కందివనం, దేవునిపల్లి, అయ్యావారిపల్లి, బీమారం, రాయికల్, అన్నారం గ్రామాలలో మహా సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై సభ్యత్వ నమోదు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రతి బూతులో మెజారిటీ సభ్యత్వాలు చేసినప్పుడే స్థానిక సంస్థల్లో ఎక్కువ స్థానాల్లో వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు గెలిచే అవకాశం ఉంటుందని అన్నారు. పార్టీ నిర్దేశించిన విధంగా సభ్యత్వ నమోదు జరగాలన్నారు. అందులో భాగంగానే షాద్నగర్ నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పనిచేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తల సభ్యత్వ నమోదు వివరాలతోటే పార్టీ పదవులు

## ఘనంగా జన్మదిన వేడుకలు




మాడ్గుల అక్టోబర్ 25 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బట్టు అనురాధ కిషన్ రెడ్డిల మనుమడు త్రిశాన్స్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు సాహితి దయాకర్ రెడ్డి,సోదరి వేదాన్వీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కేకును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల,ప్రాథమిక పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు గ్రామస్తుల మధ్య కేక్ కట్ చేసి త్రిశాన్స్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు, భోజనాలు ఏర్పాటు చేసినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మొదటి జన్మదిన వేడుకలు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్ నారాయణ,రామలింగం అన్నట్లు త్రిశాన్స్ అమ్మమ్మ తాతయ్యలు బట్టు అనురాధ కిషన్ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, త్రిశా న్స్ కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీజీఐఐసీ చైర్మన్‌ను కలిసిన భీమ్ భరత్




చేవెళ్ల, అక్టోబర్ 25 (నిజం న్యూస్) : టీజీఐఐసీ (తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం నియోజకవర్గంలో ఉన్న ఇండస్ట్రియల్ లోని పలు సమస్యలను పరిష్కరించేందుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తన వెంట టీపీసీసీ కార్యదర్శి షాబాద్ రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## తొలగించిన హాస్పిటల్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

### - ఏఐటియుసి నేత దుబాస్ రాములు డిమాండ్



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అక్టోబర్ 25 (నిజం చెపుతాం న్యూస్) శుక్రవారం నాడు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి బాన్స్వాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బాన్సువాడ సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో వినతి పత్రం జూనియర్ అసిస్టెంట్ షేక్. దావూద్ గారికి ఇవ్వడం జరిగింది. దీనిని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ బిచ్కుంద కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పటల్లో పనిచేస్తున్న పేషంట్ కేర్, సెక్యూరిటీ, శానిటేషన్ మొత్తం ఏడుగురు కార్మికులను సంబంధిత కాంట్రాక్టర్ విధుల నుంచి తొలగించడం అన్యాయమని మరియు వీరికి రావాల్సిన బకాయి వేతనాలు కూడా చెల్లించకపోవడం దుర్మార్గమని ఆయన తెలిపారు. కార్మిక శాఖ అధికారి స్పందించి సంబంధిత అంబేద్కర్ ఎంటర్ప్రైజెస్ సెక్యూరిటీ సర్వీసెస్ అనే ఏజెన్సీ కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని ఏడుగురు కార్మికులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ కార్మికులను అకారణంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి అన్యాయంగా తొలగించారని ఆయన తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ తొలగించబడ్డ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు రావలసిన బకాయి వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఇమ్రాన్, విట్టల్, సుభాష్, శ్రద్ధ, బాలామణి తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో కొనసాగుతున్న భాజపా సభ్యత్వ నమోదు



దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 25 (నిజం న్యూస్) భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని రివర్స్ కాలనీ సాలెపేటలో శుక్రవారం కొత్తకోట పట్టణ భాజపా బృందం సభ్యత నమోదు కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు తెలుసుకోవాలని దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న భాజపా పార్టీలో సభ్యత్వ నమోదు చేసుకోవాలని ప్రజలను కోరారు. మోదీ నాయకత్వంలో పదేళ్లుగా పేదల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించి మోదీ నాయకత్వాన్ని బలపరిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ , వనపర్తి శ్రీనివాస్ రెడ్డి , ఆవుల రాఘవేందర్ గౌడ్ , అమరేందర్ రెడ్డి , స్టార్ ముదిరాజ్ , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మందముల పరమేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వీరబోయిన రజిత,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 25( నిజం చెబుతాం) శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమల పరమేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వీరబోయిన రజిత

# మూసీ బాధితులకు అండగా చేపట్టిన బిజెపి (ధర్నా చౌక్ ) మహాధర్నాలో ఎంపీ ఈటల రాజేందర్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 25( నిజం చెబుతాం)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన పేరుతో హైడ్రా తీసుకొచ్చి పేదల కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు స్వయంగా కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసి, లక్షల మంది కుటుంబాలకు అన్యాయం చేయొద్దని కోరారు.మూసీ బాధితులకు అండగా మేం బస్తీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు మూసీ బాధితులు తమ గోడు వెల్లబోసుకున్నరు.70-80 ఏండ్ల క్రితం నుంచి వేలాది కుటుంబాలు తెలంగాణ పల్లెల నుంచి ఉపాధి కోసం కుటుంబాలతో కలిసి హైదరాబాద్ కు వచ్చిన్రు. గుడిసెలు వేసుకుని బతుకుతున్న వారికి 40 ఏండ్ల క్రితమే ప్రభుత్వం ఇండ్ల పట్టాలిచ్చింది.అయితే, మూసీ పరివాహక ప్రాంతంలో బఫర్ జోన్ లో కట్టుకున్న ఇండ్లంటూ రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నడు. పేద ప్రజలు ఎక్కడ కూడా అక్రమంగా ఆక్రమించుకోలేదు. పట్టా భూములను కొనుక్కున్నరు. కాని, రాష్ట్ర ప్రభుత్వం పట్టా భూములు కొనుక్కుని కట్టుకున్న ఇండ్లను కూలగొడుతోంది.తమ ఇండ్లలో సామాన్లు తీసుకునేందుకు కూడా గంటపాటు కూడా సమయం ఇవ్వకుండా ఇండ్లుకూలగొడుతున్నరు.మూసీ ప్రక్షాళనకు,,,ఇండ్ల కూల్చివేతలకు ఏం సంబంధం..? రేవంత్ రెడ్డి చెప్పాలి.మూసీ ప్రక్షాళన జరగాల్సిందే.. కాని, పేదల ఇండ్లు కూల్చడం సరికాదు.పట్టాభూముల్లో లేని ఇండ్లను పేదలు తామే కూలగొట్టుకుంటామంటున్నారు. మరి, ఒకవేళ పట్టాభూములు కాదని నిరూపించకపోతే రేవంత్ రెడ్డి ముక్కునేలకు రాయాలి.నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంట పొలాలకు విషం చిమ్మే నీటి శుద్ధి జరిగి.. పంటలు బాగా పండాలని కోరుకుంటున్నాం.బిజెపి అండతో, మూసీ బాధితుల ఉసురుతగిలి హైడ్రా తోకముడుస్తోంది. డీపీఆర్ కు రూ. 140 కోట్లు ఖర్చవుతుందని రేవంత్ రెడ్డి చెబుతున్నడు. అబద్ధాలతో, పూటకో మాట చెబుతూ మోసం చేయగలిగే నైపుణ్యం కలిగిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి. పేదల ఇండ్లకు ఆర్ బీ ఎక్స్ అని రాస్తూ కూల గొడుతున్నరు. దొంగల్లా ప్రతి ఇంటికి రంగు వేస్తున్నరు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూమ్ ఇస్తోందంటూ కొంతమందితో డబ్బులు ఇచ్చి ప్రచారం చేసుకుంటోంది. రేవంత్ రెడ్డి.. మీకు దమ్ముంటే లక్షా 50 వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి తెస్తారో..? ఎన్ని సంవత్సరాల్లో మూసీ ప్రక్షాళన ఎప్పుడు పూర్తిచేస్తారో సమాధానం చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వానికి పదివేల కోట్లు అప్పు తెచ్చే సామర్థ్యం లేనప్పుడు లక్షన్నర కోట్ల అప్పు ఎక్కడి నుంచి తీసుకొస్తరు..?రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పేదల కడుపుకొడుతోంది.కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను ఎప్పటిలోగా పూర్తిచేస్తారు.. రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.పేదల ఇండ్లను రక్షించుకునేలా ప్రజలకు అండగా మేముంటాం. మహాధర్నా కు పెద్దఎత్తున తరలివచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెంప చెల్లుమనిపించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు. హైదరాబాద్ ప్రజలు బిజెపిని నమ్ముతున్నారు, వాజ్పేయి నగర్ దీని దయాల్ నగర్ లాంటి అనేక నగరాలను బిజెపి అభివృద్ధి చేసింది, బిజెపిని చేస్తుంది అనే నమ్మకం వారికి ఉంది, 90% ప్రజలు పట్టా భూముల్లోనే స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు, ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పేరుతో బాగా డిమాండ్ ఉన్న ఏరియాలలో ఎక్కువ వెడల్పు మార్కింగ్ చేస్తున్నారు, చెరువుల్లోకి మురికిదేరు రాకుండా చేయాలని అన్ని ప్రాంతాల వారు కోరుతున్నారు, మూసి హైదరాబాధితులకు బిజెపి అండగా ఉంటుంది అది ఈ వేదిక మీద నుండి భరోసా కల్పిద్దాం అని ఈటెల రాజేందర్ అన్నారు,

## నష్టపోయిన పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

- రైతు రుణమాఫీ అంతంత మాత్రమే.. అందని ద్రాక్షగా రైతుబంధు
- తెలంగాణ ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయం
- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి




దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 25(నిజం న్యూస్) జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా జిల్లాలో కురిసిన వర్షాలకు రైతులు నష్టపోయారని అందువలన అధికారులు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో అసలు వ్యవసాయ అధికారులు పనిచేస్తున్నారా లేదని.. అకాల వర్షాలు అల్పపిడనంతో రైతులు నష్టాలతో అల్లాడుతుంటే ఒక్క అధికారి.. లేదా నాయకుడు రైతులను పరమర్శించిన పాపన పోలేదని విమర్శించారు. అంతేకాకుండా రాష్ట్రంలో రైతు రుణమాఫీ అంతంతమాత్రంగానే అమలయిందని..నేడు రైతు భరోసా ఎంతమంది రైతుల ఖాతాలో జమ చేశారో ప్రభుత్వం ప్రజలకు తేప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ప్రభుత్వం అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేశారో ప్రజలకు తెలియజేయలని కోరారు. ప్రజాల సమస్యలను గాలికి వదిలిసి దయ్యాలు వేదాలు వల్లించినట్టు.. రైతుల సమస్యల పట్ల కనీసం మాట్లాడకపోవడం చాలా విడురంగా ఉందన్నారు. ఇకానైనా పాలకులు ప్రగల్బాలు పక్కన పెట్టి ప్రజా సమస్యల పట్ల దృష్టి సారించి ప్రజా సంక్షేమ అభివృద్ధిని కొనసాగించాలని కోరారు.

## శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం చిలుక నగర్. ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సంప్రదించిన ఆలయ కమిటీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 25( నిజం చెబుతాం)శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం యొక్క వెనుక ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం చైర్మన్ అంబటి జగదీష్ ముదిరాజ్ చిలుక నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం వారిని కలిసి ప్రహరీ గోడ సమస్యను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో దేవాలయాన్ని సందర్శించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గోనె అంజయ్య ముదిరాజ్ పాల్వంచ విఠల్ ముదిరాజ్ పిట్టల నరేష్ ముదిరాజ్ పోనేబోయిన సుధాకర్ ముదిరాజ్ కొండ బాలేందర్ ముదిరాజ్ తెలంగాణ సంపత్ ముదిరాజ్ కావాలి నరసింహ ముదిరాజ్ రాధాకృష్ణ ముదిరాజ్ తౌటి గిరి ముదిరాజ్ సిద్ధ మల్లేష్ ముదిరాజ్ ఎక్కల్ దేవి నర్సింలు ముదిరాజ్ వినయ్ ముదిరాజ్

## చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం




నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 ( నిజం న్యూస్) జిల్లాలో ఉన్న చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డిలు అన్నారు. నేతన్నకు చేయూత పథకం లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కృషి వల్ల గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న నేతన్నకు చేయూత పథకం ద్వారా ప్రభుత్వం నుండి సుమారుగా 8 కోట్ల రూపాయలను చేనేత కార్మికులకు మంజూరు చేయించడం జరిగిందన్నారు. చేనేతకు ప్రసిద్ధిగాంచిన నేతన్నలకు అనేక సంక్షేమ పథకాలు అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే చేనేత కార్మికులకు సైతం ప్రభుత్వం రుణమాఫీ చేయబోతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేనేత కార్మికులకు ప్రాముఖ్యత కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ భట్టాడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు,పార్టీ పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ ఎండి.సలీం,పేట చేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు బాబు,నాయకులు సరాఫ్. నాగరాజు, మారుతీ, శంకర్, అంబు, చిట్టెం.రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం ఇంద్ర నగర్ లో నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్అక్టోబర్ 25( నిజం చెబుతాం ) నాచారం ఇందిరా నగర్ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాఘవేంద్ర నగర్ ఇంద్రానగర్ వీధుల్లో ఊరేగింపు నిర్వహించడం జరిగింది ఈ ఊరేగింపు రాఘవేంద్ర నగర్ లోని సాయిబాబా దేవాలయం నుండి ఇందిరానగర్ నల్ల పోచమ్మ దేవాలయం వరకు జరిగింది. ఈ ఊరేగింపులో మేళతాళాలతో పాటు ఇంద్రానగర్ మహిళలు పసుపు రంగు వస్త్రాలతో కోలాటం ఆడుతూ ప్రతి గడప ముందు పూజలు నిర్వహిస్తూ ఘనంగా ఊరేగింపు నిర్వహించి చివరకు నల్ల పోచమ్మ దేవాలయం వరకు చేర్చడం జరిగింది ఈ ఊరేగింపులో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నందమూరి పరమేశ్వర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గరిక సుధాకర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధ/ఉప్పల్, అక్టోబర్ 25( నిజం చెబుతాం ) ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిగ సుధాకర్ , మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి( రవి బి ) ఎరువ అశోక్ డాన్ బిక్షం, ధనుష్,

## వేస్ట్ భీమిరెడ్డి కాలనీలో పది లక్షలతో నూతన సీసీ రోడ్డును ప్రారంభించిన మేయర్, కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 25( నిజం చెబుతాం )శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ లోని యందలి వెస్ట్ భీమ్ రెడ్డి కాలనీ లోని హనుమాన్ దేవాలయం ఎదురుగా నుండి పన్నాల బుచ్చి రెడ్డి ఇంటి వరకు 10 లక్షల నిధులతో సి. సి రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్థానిక కార్పొరేటర్లు పోగుల నర్సింహా రెడ్డి, సింగిరెడ్డి పద్మా రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త , మున్సిపల్ అధికారులు డీఈ,ఏఈ మున్సిపల్ సిబ్బంది కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 25( నిజం చెబుతాం )ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా వారి నివాసములో ఏర్పాటు చేసిన వేడుకలో కలిసి శాలువా తో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మండల అధ్యక్షులు కర్రె రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జలెందర్ రెడ్డి,కొల్తూరి సాయి, రాజు గౌడ్, సాయి రెడ్డి, ఇస్తాకర్ తదితరులు పాల్గొన్నారు.,

## ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 25 ( నిజం చెబుతాం) ప్రతిష్టాత్మక వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ )నూతన వీసీ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ఎం .కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. మల్కాజ్ గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి , గంధం నాగేశ్వర్ రావు, సాయి జెన్ శేఖర్, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామావళి కి తరలిన మహిళలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (నిజం న్యూస్) తిరుమలలో రెండు రోజుల పాటు జరిగే గోవింద నామావళి కార్యక్రమానికి నారాయణపేట నుంచి బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం 40 మంది మహిళలు తిరుమలకు బయలదేరారు.తిరుమలలోజాతీయ ఆధ్యాత్మిక సదస్సు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో రెండు రోజుల పాటు ఈనెల 26,27 తేదీల్లో గోవింద నామావళి నిర్వహిస్తున్నారు.కార్యక్రమాల్లో పాల్గొనడానికి మహిళలు బయలుదేరారు.

## బీజేపీ మహాధర్నాలో పాల్గొన్న చేవెళ్ల బీజేపీ నాయకులు



చేవెళ్ల, అక్టోబర్ 25 (నిజం న్యూస్) : మూసీ పునరుద్ధరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నగరంలోని ఇందిరాపార్కు వద్ద తెలంగాణ బీజేపీ మూసి, హైడ్రా బాధితులకు అండగా శుక్రవారం బీజేపీ మహా ధర్నా నిర్వహించింది. ఈ మహా ధర్నాలో పాల్గొని నిరసన తెలిపేందుకు చేవెళ్ల భారతీయ జనతా పార్టీ నాయకులు, బీజేవైఎం స్టేట్ ప్రెసిడెంట్ సేవెల్ల మహేందర్ తో కలిసి అధిక సంఖ్యలో బయలుదేరి ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు మల్గారి డాక్టర్ వైభవ్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి, నాయకులు జయసింహా రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, త్రినేత్ర, శ్రీతం, ఆనంద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోళ్లపై సమీక్షించిన కలెక్టర్




నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 ( నిజం న్యూస్) ఖరీఫ్ వానాకాలం -2024 కు గాను వరి ధాన్యం కొనుగోళ్లపై గురువారం కలె%య%క్టరేట్ లోని వీసి హాల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీక్ష జరిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, ఇంకా ఎన్ని కేంద్రాలను ప్రారంభించాల్సి ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలన్నారు. ఈసారి సన్నరకం వరి ధాన్యానికి ప్రభుత్వం అదనంగా రూ. 500 బోనస్ పెంచిందని సన్న రకం ధాన్యం సేకరణలో అధికారులు నిబంధనలను పాటించాలని సూచించారు. ఈసారి బోనస్ వస్తుండటంతో కొనుగోళ్లు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, పారిదర్శకంగా, నిబంధనల ప్రకారం సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణకు అవసరమైన డిజిటల్ మైక్రో మీటర్స్,టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్ని బ్యాగులు వచ్చాయా ? లేదా? అని మార్కెట్ కార్యదర్శి భారతిని అడిగారు. ప్రస్తుతం 1120 టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని, అదనంగా ఇంకా 2620 జిల్లాకు వస్తున్నాయని మార్కెట్ కార్యదర్శి కలెక్టర్ కు తెలిపారు. అన్ని ఎలక్ట్రానిక్ కా%శీ%టాల కు తూనికల కొలతల శాఖ అధికారుల స్టాంపింగ్ పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల నిర్వహణకు ఇంకా ఏమైనా అవసరం ఉంటే ఇండెంట్ పెట్టి తెప్పించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సివిల్ సప్లై డిఎం దేవదాస్, జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, అదనపు డిఆర్డిఓ అంజయ్య, సింగిల్ విండో అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు శేఖర్ కు నివాళులర్పించిన కొత్తకోట పట్టణ స్థానిక నాయకులు



దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 25 (నిజం న్యూస్) మున్సిపల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇసాక్ అల్లుడు శేఖర్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా బిజినపల్లి మండలం మంగనూరు గ్రామంలో పనిచేస్తూ అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న కొత్తకోట పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోఆప్షన్ సభ్యులు జె.యం మిషేక్ స్థానిక నాయకులతో కలిసి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం అందించారు. అనంతరం కొత్తకోట పట్టణ వాసి అయిన తప్పేట జీవయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని జీవయ్య చిత్రపటానికి పూలమాలాలు వేసి గగనంగా నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కౌన్సిలర్, కొమ్ము భరత్ భూషణ్, కోఆప్షన్ సభ్యులు 11వ వార్డు ఇన్చార్జి జే.యం మి షేక్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జె. బెనర్జీ , సీనియర్ పాత్రికేయ రమేష్, డ్రైవర్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ నగర్ అధ్యక్షులుగా అశోక్ చారి ... బీరప్ప గడ్డకు అధ్యక్షులుగా కోకొండ జగన్ ముదిరాజ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్అక్టోబర్ 25,( నిజం చెబుతాం )మల్లికార్జున్ నగర్, బీరప్ప గడ్డ నూతన కాలనీ ల సంక్షేమ సంఘాలను అభినందించిన కార్పొరేటర్ బన్నాలచిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున నగర్ కాలనీ బీరప్ప గడ్డ కాలనీ ల లో నూతన కాలనీ సంక్షేమ సంఘాలు ఏర్పడడం జరిగిందిమల్లికార్జున్ నగర్ కాలనీలో అశోక్ చారి బీరప్ప గడ్డలో కోకొండ జగన్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందిమల్లికార్జున్ నగర్ కాలనీలో అశోక్ చారి ఎన్నికల ప్రక్రియ సీక్రెట్ బ్యాలెట్ ఓట్ ద్వారా ప్రత్యర్థి అభ్యర్థి స్వామి యాదవ్ పై 11 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది మొత్తం కాలనీ ఓట్లు 200,అదేవిధంగా బీరప్ప గడ్డ కాలనీలో కోకొండ జగన్ ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది,ఈరోజు రెండు కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు వారి నూతన కమిటీతో పాటు కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ ను కలవడం జరిగింది, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఇరు కాలనీల అధ్యక్షులను వారి కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపుతూ కాలనీలోని సమస్యలను కార్పొరేటర్ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చి పరిష్కరించే దిశగా పనిచేయాలని, కాలనీలోని సభ్యులకు అందుబాటులో ఉంటూ కాలనీలోని సమస్యలను పరిష్కరించుకునే దిశగా ప్రయత్నం చేయాలని తెలిపారుకార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు



ఎద్దుల కొండల్ రెడ్డి మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ చారి, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుందర్ ఉపేందర్, కార్యదర్శి పాండు,కోశాధికారి ప్రసాద్ చారి వారి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్,బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోకొండ జగన్, ప్రధాన కార్యదర్శి



పిట్టల రామచందర్, ఉపాధ్యక్షులు నర్సింగ్ పసుపు, జాయింట్ సెక్రెటరీ గణేష్, కోశాధికారి మార్కా శీను, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాంగిర్ , లీగల్ అడ్వైజర్ జగన్ ,సాలమన్, సత్యనారాయణ, యాదయ్య, మల్లేష్,మొదలగువారు కమిటీలో ఉన్నారు,

## ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం

భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని వివిధ ప్రభుత్వ శాఖలు ఇటీవల విడుదల చేసిన వివిధ గణాంకాలు విదితం జేస్తున్నాయి. రూపాయి విలువ క్షీణించడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, విపరీతమైన విదేశీ రుణాలు, విదేశీ వాణిజ్య లోటు వంటివి మన ఆర్థిక వ్యవస్థ దుస్థితిని వెల్లడిస్తున్నాయి. ఏడు శాతం వృద్ధితో ఆర్థికాభివృద్ధిలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటున్నా 90 శాతం మంది ప్రజలకు దీని ప్రయోజనాలు అందడం లేదన్నది కఠోర వాస్తవం. ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన ధరల పెరుగుదల ప్రభుత్వ గణాంకాలకు అందనంత! పెరుగుతున్న నిరుద్యోగం, వేతన పెరుగుదల లేకపోవడం ప్రజల కొనుగోలు శక్తిని క్షీణింపజేసింది. ఏడు శాతం వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ చలనశీలంగా కాకుండా స్తబ్దుగా ఉంది. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వంపై విదేశీ పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారు. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను భారతీయ స్టాక్ మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటున్నారు. విదేశీ మదుపరులు ఈ నెలలో ఇప్పటివరకు రూ.85,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో, భారతీయ కంపెనీల ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడంతో విదేశీ పెట్టుబడిదారులు దూరమవుతున్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు చైనా ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించడం భారత మార్కెట్‌ను కూడా తాకింది.ప్రపంచ ఆర్థిక మాంద్యం కారణంగా 2008లో భారతీయ స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడులు ఉపసంహరించబడ్డాయి. అప్పట్లో అది పెద్ద ప్రభావం చూపింది. రూపాయి విలువ క్షీణతకు అది కూడా కారణమైంది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి అత్యధికంగా నష్టపోయింది. మొన్నటిరోజు డాలర్ విలువ రూ.84.07 పైసలు. ఆ మారకపు విలువను కొనసాగించేందుకు రిజర్వ్ బ్యాంక్ తన నిల్వల నుంచి పెద్ద మొత్తంలో డాలర్లను విడుదల చేస్తోంది. ఇది విదేశీ మారక నిల్వలను కూడా తగ్గిస్తుంది. మోడీ ప్రభుత్వం 2014 మేలో అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్ మారకం విలువ రూ.59.44 పైసలు కాగా పదేళ్లలో దాదాపు రూ.25 పడిపోయి రూ.84కి దిగజారింది. విదేశీ వాణిజ్య లోటు కూడా పెరుగుతోంది. ఆగస్టులో వాణిజ్య లోటు 2,970 డాలర్లకు పెరిగింది. గతేడాది ఆగస్టులో ఇది 2,421 కోట్లు. భారతదేశ ఎగుమతులు చాలా బలహీన స్థితిలో ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజల కొనుగోలు శక్తిని కూడా తగ్గిస్తుంది. సెప్టెంబర్‌లో వస్తు, సేవల పన్ను వసూళ్లే ఇందుకు నిదర్శనం. 40 నెలల్లో అత్యల్ప వృద్ధి రేటు (-) 6.5 శాతం నమోదైంది. ప్రస్తుత ద్రవ్యోల్బణం రేటుతో పోలిస్తే సెప్టెంబర్‌లో జీఎస్‌టి ఆదాయం పెద్దగా పెరగలేదు.బొగ్గు, విద్యుత్, ముడి చమురు ప్రాసెసింగ్, మైనింగ్ వంటి ఎనిమిది కీలక రంగాల్లో ఉత్పత్తిపై ఆధారపడిన పారిశ్రామికోత్పత్తి సూచీ ఆగస్టులో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాదితో పోలిస్తే సెప్టెంబర్‌లో కార్ల విక్రయాలు 19 శాతం తగ్గాయి. సేవల రంగ సూచీ కూడా 10 నెలల కనిష్టానికి చేరింది. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో గృహ రుణాల పంపిణీ తొమ్మిది శాతం పడిపోయింది. బలమైన మరియు చలనశీలమైన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన ఇటువంటి అంశాలు క్షీణిస్తున్నాయి. పేలవమైన ఆర్థిక విధానాల ఫలితంగా మధ్యతరగతి, దిగువ తరగతులవారి ఆదాయం తగ్గింది. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కొనుగోలు శక్తి లేకపోవడం. కొనుగోలు శక్తి కోవిడ్ పూర్వ స్థాయికి చేరుకోలేదని చాలా సూచికలు చూపిస్తున్నాయి. కొనుగోలు శక్తిని పెంచుకోవాలంటే దిగువన ఉన్న 50 శాతం మంది చేతిలో ఎక్కువ డబ్బు రావాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఇతర సంక్షేమ పథకాల కేటాయింపులు పెంచడం లేదు. దానికి బదులుగా, కార్పొరేట్‌లకు పన్ను మినహాయింపులతో సహా భారీ సబ్సిడీలు ఇస్తోంది. మాంద్యం నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. అలా చేయాలంటే ప్రజా ఒత్తిడి పెంచాలి.

## మండలంలో ప్రారంభమైన పశుగణన

చేవెళ్ల, అక్టోబర్ 25 (నిజం న్యూస్) : చేవెళ్ల మండలంలోని చేవెళ్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కుమార్ ప్రారంభించారు. దీనిలో భాగంగా శుక్రవారం చేవెళ్ల గ్రామ పంచాయతీలోని కురుమ వాడలోని కొన్ని కుటుంబాలకు చెందిన పశుగణన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, కోళ్లు, పక్షులు సహా 16 రకాల పెంపుడు జంతువుల సమాచారం సేకరించడం జరుగుతుందని చెప్పారు. అన్ని రకాల పశువుల వివరాలను సేకరించి డిజిటల్ విధానంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ ఐదేళ్లకోసారి దేశవ్యాప్తంగా పశుగణన చేపడతారని తెలిపారు. చివరిగా 2018లో 20వ పశుగణన నిర్వహించారన్నారు. జాతీయ స్థాయిలో దేశమంతా అక్టోబర్ 25 నుంచి ఫిబ్రవరి 24, 2025 వరకు నాలుగు నెలల పాటు 21వ పశువుల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ చేవెళ్ల సహాయ సంచాలకులు డాక్టర్ కే తిరుపతి రెడ్డి, ఆలూర్ పశు వైద్యాధికారి దేవేందర్ రెడ్డి, లైవ్ స్టాక్ సెన్సెస్ కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

